అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వార్షికోత్సవం
ప్రత్యేక సంచిక
నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS
9th August 01 to 31
www.navatelangana.com
బుధవారం | 07 ఆగస్టు - 2024 | నిజామాబాద్-కామారెడ్డి

అక్షర సమరం..



• జననినాదం.. నవతెలంగాణ

- జనం గొంతుకగా నవతెలంగాణ ప్రస్థానం
- ప్రజల పక్షానే వార్తలు, విశ్లేషణలు, కథనాలు
- 'ప్రజాశక్తి' వారసత్వాన్ని కొనసాగిస్తూ 10వ వసంతంలోకి..

జనం గొంతును వినిపించి.. పాలకుల మెడలు వంచి ప్రజాస్వామ్య, లౌకికవిలువలకు రక్షణ కవచంగా ఒకప్పుడు పత్రికలు నిలిచేవి. కానీ నేటి పరిస్థితుల్లో మీడియా రకరకాల పేర్లతో కొత్తపుంతలు తొక్కుతోంది. పాత్రికే యత కంటే పెట్టుబడిదే పైచేయిగా వేగంగా మారిన మీడియా రంగం కార్పోరేట్‌ల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయింది. తమవద్ద ఉన్న డబ్బు మూటలను, పలుకుబడిని రంగంలోకి దించి ఇతర మీడియా సంస్థలను దెబ్బకొట్టే ప్రక్రియ నుంచి ప్రజలను గ్లోబల్ ప్రచార మాధ్యమాల చట్రంలో ఇరికించేలా పాత్రికేయ నిబద్ధతను మరుగున పడేస్తున్న రోజులకు తీసు కొచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లోనే 'ప్రతి అక్షరం... ప్రజల పక్షం' అన్న నినాదంతో 43 ఏండ్లకు పైబడి ప్రజల గొంతుకను వినిపించిన 'ప్రజాశక్తి' వారసత్వాన్ని పునికిపుచ్చుకుని "అనుదినం... జనస్వరం' అంటూ స్వరాష్ట్రంలో 'నవతెలంగాణ'గా బయలుదేరి జనం గొంతుకగా నిలుస్తోంది. ఆర్థికంగా, అట్టడుగునున్న ప్రజల గొంతును వినిపిస్తూ నేడు 9 వసంతాలు పూర్తి చేసుకొని సగర్వంగా పదో సంవత్సరంలోకి అడుగిడింది. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం..

-నవతెలంగాణ, నిజామాబాద్

7లో..

పేదలకు, బాధితులకు అండగా నవతెలంగాణ

• సీపీ కల్మేశ్వర్



పేద ప్రజల, బాధితుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకొస్తూ వారికి నవతెలంగాణ అండగా నిలుస్తుంది. నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదేండ్లు పూర్తి చేసుకొని పదవ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా పత్రిక ఉద్యోగులకు, సిబ్బందికి, విలేకరులకు, పాఠకులకు శ్రేయోభిలాషులకు తొమ్మిదవ వార్షికోత్సవం శుభాకాంక్షలు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తూ ఉండాలి. ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలన ప్రజలు మోసపోతే 1930 నంబర్‌కు వెంటనే ఫోన్ చేసి సంప్రదించవచ్చు.

-నవతెలంగాణ, కంఠేశ్వర్

నిరంతర ఉద్యమ వేదిక నవతెలంగాణ

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాన్ని తన కలం ద్వారా అనుదినం జనస్వరంగా నవ తెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిత్యం ప్రతిబింబిస్తుంది. ప్రజల కోసం శ్రమిస్తున్న పత్రికల్లో ఇది ముందుంటుంది. ప్రజా సమస్యలను వెలికితీస్తూ నిష్పక్షపాత వార్తలతో ప్రజల ఆదరాభిమానాలు పొందుతుంది. ఈ పత్రిక మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తూ పత్రిక యాజమాన్యం, సిబ్బంది, పాఠకులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని, నియోజకవర్గానికి సంబంధించి 22 అంశాలపై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులను కలిసి లేఖలు అందజేసినట్లు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.

సేవ కార్యక్రమాలే ధ్యేయంగా...

మండలంలోని అంకాపూర్ స్వగ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మొదటిసారి రాజకీయ అరంగేట్రం చేసి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్విరామ కృషి చేస్తున్నారు నియోజకవర్గంలోని ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం చేస్తున్నారు. పైడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని కష్టాల్లో, తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఆర్థిక సహాయం అందిస్తున్నారు. విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి దక్కాలని సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో ఒక్క రూపాయికి వైద్య సేవలు అందించేందుకు హైదరాబాదులో హాస్పిటల్లో సైతం ఏర్పాటు చేశారు.

ప్రజల పత్రిక

రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి



నవతెలంగాణ-డిచ్‌పల్లి

నవతెలంగాణ దిన పత్రిక 9 వసంతాలుగా అనేక సామాజిక మౌలిక సమస్యల పరిష్కారదిశగా అవిశ్రాంతంగా పనిచేయడం అభినందనీయం. ఈ నేపథ్యంలో9 వార్షికోత్సవాలు విజయవంతంగా పూర్తిచేసుకుని 10 వ వార్షికోత్సవంలో అడుగిడుతున్న సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయం పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా విశ్వవిద్యాలయ అభివృద్ధికి, విద్యారంగ సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడంలో చేస్తున్న కృషి అభినందనీయం. ఇలాగే మానవీయ విలువలను పెంచడం కోసం ఈ పత్రిక మరింత కృషి చేస్తుందని నా విశ్వాసం.వార్షికోత్సవ సందర్భంగా యజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు..

మంచి గుర్తింపు సంపాదించుకున్న దినపత్రిక

నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ ప్రతిమ రాజ్



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఒక మంచి గుర్తింపును సంపాదించుకున్న దినపత్రిక నవ తెలంగాణ పత్రిక. నవ తెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా దినపత్రికలో పనిచేస్తున్న సిబ్బందికి విలేకరులకు నవ తెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటిని ప్రచురించి ముందుకు తీసుకువెళ్తుంది. పత్రిక విలువలను కాపాడుతూ ముందుకు వెళ్తోంది. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎవరి ప్రలోభాలకు లొంగకుండా సమస్యల పరిష్కారానికి, ప్రజలందరినీ చైతన్యం చేయడంలో నవతెలంగాణ పత్రిక కీలక పాత్ర పోషిస్తుంది. సామాజిక న్యాయంతో అందరికి అన్ని రకాల హక్కులు అందాలంటూ తనదైన శైలిలో వార్త కథనాలు అందించే పత్రిక నవ తెలంగాణ దినపత్రిక. అదే స్ఫూర్తితో మరెన్నో విజయాలు సాధిస్తూ ముందుకు సాగాలని కోరుతున్నాను.

ప్రజల పక్షాన వార్తలు రాస్తున్న నవతెలంగాణ

మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్



నవతెలంగాణ-ఆర్మూర్

వాస్తవాలను వెలికితీస్తూ ధైర్యంగా, నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తున్న నవ తెలంగాణ యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణ అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై, మహిళల సంక్షేమానికి, మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం మహిళలకు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించింది.

కౌన్సిలర్ నుండి చైర్పర్సన్‌గా

2020 నుండి కౌన్సిలర్‌గా భర్త అయ్యప్ప శ్రీనివాస్ సూచనలు, సలహాల మేరకు పనిచేస్తూ చైర్పర్సన్‌గా ఎదిగారు. పట్టణంలో గల సిద్దుల గుట్టపై అయ్యప్ప ఆలయాన్ని సైతం నిర్మించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి సూచనలు, సలహాల మేరకు పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

పట్టణ సమస్యలను పరిష్కరిస్తాం..

ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధుల, అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం. ఏయే వార్డుల్లో సమస్యలు ఉన్నాయో తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నాం.

ప్రగతిశీల విలువలకు చిరునామా..

డాక్టర్.ఏ.పున్నయ్య, డైరెక్టర్, ప్రజా సంబంధాల అధికారి, తెలంగాణ విశ్వవిద్యాలయం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రగతిశీల శక్తుల యొక్క ఆలోచనలన ప్రతిబింబమే ఈ నవతెలంగాణ దినపత్రిక. శాస్త్ర సాంకేతిక అభివృద్ధిని మెరుగుపరచడం కోసం మూఢ, అంధ విశ్వాసాలకు పాతరేస్తూ, సమాజంలో చైతన్యవంతమైన, ప్రగతిశీలమైన ఉన్నత విలువలను రక్షించడం కోసం పత్రిక చేస్తున్న కృషి అభినందనీయం. పత్రికా అందిస్తున్న ఎడిటోరియల్స్, వివిధ సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో జరుగుతున్న మార్పులపై వస్తున్న వ్యాసాలు సమాజాన్ని చైతన్య పరుస్తున్నదనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజల పక్షపాతిగా ఉంటూ ప్రభుత్వంలోని లోటుపాట్లను వెలికిదీసి నవ సమాజ దిశగా, సమసమాజం కోసం మరింత దార్శనికంగా ముందుకు పోవాలని కోరుకుంటు తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యంకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.

వార్తలు అందించడంలో తనదైన ముద్ర



నవతెలంగాణ-బాల్కొండ

వార్తలను చేరవేయడంలో, వార్తలను ప్రజలకు అందించడంలో తనదైన ముద్ర వేసుకున్న నవ తెలంగాణ దినపత్రికకు ముందుగా తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో రైతుల పట్ల, రైతుల బాధలను గుర్తించి ఎప్పటికప్పుడు వార్తలు స్టోరీలు ఇవ్వడంలో ఒక ప్రత్యేకత కలిగిన వార్త పత్రిక నవ తెలంగాణ. ప్రతి సీజన్ లో రైతులకు ఉపయోగకరంగా కావలసిన అంశాలపై వార్తలపరంగా స్టోరీల పరంగా అవగాహన కల్పిస్తుంటారు. రాబోయే రోజులలో కూడా రైతులకు మరిన్ని అంశాలు అందించి వారికి చేరువ కావాలని కోరుకుంటున్నాను.

మహేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి

అనుక్షణం ప్రజల పక్షం

ఇందల్‌వాయి ఎంపిడిఓ అనంత్‌రావు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రజా సమస్యలే ధ్యేయంగా నవ తెలంగాణ ముందు వరుసలో ఉంటూ విజయవంతంగా 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ పత్రిక యజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు. అనుక్షణం ప్రజల పక్షం ఉంటూనే ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయినా వెలికి తీసి వాస్తవాలను ఉన్నది ఉన్నట్టుగా వివరిస్తూ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది. నిరు పేద, కులం, మతం జాతి భేదం లేకుండా అన్ని పక్షాల ప్రజలకు మద్దతుగా నిలుస్తున్నారు.

నిజాన్ని నిర్భయంగా రాస్తుంది

గుల్లె రాజేశ్వర్ మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఏర్గట్ల

నవ తెలంగాణ పత్రిక ప్రజాపత్రిక, ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కొంటూ నిజాన్ని నిర్భయంగా రాస్తుంది. నిరంతరం కార్మిక, కర్షకుల, ఉద్యోగస్తుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని అన్నారు. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికకు, యాజమాన్యానికి, విలేకరులకు ఏర్గట్ల మండలం తరఫున శుభాకాంక్షలు.

పేదల పక్షాన నిలిచే పత్రిక నవతెలంగాణ

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇందరపు రాజు మాదిగ



నవతెలంగాణ-ఆర్మూర్

పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి బడుగు బలహీన కష్టజీవుల సమస్యలను చూపుతున్న పత్రిక నవ తెలంగాణ. ఇటీవల ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు, మాదిగలు, మాదిగ ఉపకులాల అయిన 57 కులాల వారికి అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాబోయే తరాల కోసం మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం .. ఎన్నో ఉద్యమాలు చేసి అవమానాలు అపనిందలు పడిన ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా ముందుకెళ్లారు. రాదు.. కాదు అన్నదాన్ని తీసుకొచ్చి చూపించారు మన్నశ్రీ మంద కృష్ణ మాదిగ తో వర్గీకరణ కాదు అన్న దశలో అలుపెరగకుండా ఎలాగైనా సాధిస్తాం అని దృఢ సంకల్పంతో ఉన్న నా మాదిగ, మాదిగ ఉపకులాలు . దృఢ సంకల్పంతో.. అందరి సహకారంతో.. 30 ఏళ్లగా వేచి ఎదురుచూస్తున్న సమయంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మాదిగ, మాదిగ 57 ఉప కులాల జరుగు తున్న అన్యాయం గురించి చర్చించి, ఇది న్యాయమైన డిమాండ్ అని, ఎస్సీ వర్గీకరణ చేయాలని తుదితీర్పునిచ్చింది. ఇది జీర్ణించుకొని కొంతమంది మాల మాజీ ఎమ్మెల్యేలు, ప్రభుత్వానికి అధికారులకు పీఏలుగా ఉన్న వారు కావాలని కొంతమందిని రెచ్చగొట్టి, రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయొద్దంటున్నారు. కొంతమంది మాల మహానాడు నాయకులు వర్గీకరణ ఇస్తే మాలమదిగలు విడిపోతారని అపోహలో ఉన్నారు. అది అబద్ధం మాలల్లో కూడా వెనుకబడిన వారికి కూడా ఈ ఫలాలు అందుతాయి. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించ పోతే భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించడమే అవుతుంది.

సమస్యల పరిష్కారానికి కృషి



● కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందు ప్రియ

నవతెలంగాణ-కామారెడ్డి

మున్సిపల్ కేంద్రంలో సమస్యలున్నట్టు తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతినిత్యం ప్రజల నుండి ఎలాంటి వినతులు వచ్చినా వెంటనే అక్కడికి వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటున్నట్టు తెలిపారు. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం పురస్కరించుకొని ప్రత్యేకంగా మాట్లాడారు. ముందుగా పత్రికకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నిత్యం పర్యవేక్షణ

డ్రైనేజీలు, తాగునీరు ఇలా.. ఏ సమస్య అయినా మున్సిపల్ ప్రజలకు నేనున్నానంటూ ముందుకు వెళుతూ సేవలందిస్తున్నాం. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేస్తున్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూములు కొన్ని పేదలకు పంచగా మరికొన్ని మిగిలిపోవడంతో అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూములను అర్హులైన పేదలకు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణానికి దగ్గరలో ఉన్న అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువును పరిశీలించి అందులో నీరు పట్టణానికి తాగునీటికి పనికి వస్తుందని పరిశీలించి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. రోడ్లు డ్రైనేజీలు వర్షాకాలంలో ఎప్పుడు ఎక్కడ ఎలాంటి పరిస్థితి వచ్చిన వర్షంలో సైతం వెళ్లి ఆ సమస్యను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమాలే కాకుండా వీటితోపాటు అప్పుడప్పుడు వివిధ విద్యాసంస్థలు ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు సూచనలు, సలహాలను సైతం ఇస్తూ ఆదర్శనంగా నిలుస్తున్నారు మున్సిపల్ చైర్‌పర్సన్.

ప్రజాసమస్యల కోసం కృషి చేస్తున్న పత్రిక

నవతెలంగాణ-దోమకొండ



ప్రజలకు ప్రభుత్వా నికి మధ్య వారధిగా ఉంటూ నిత్యం వాస్తవాలతో ప్రజల సమస్యలు పరిష్కారం కోసం వార్త కథనల ద్వారా కృషి చేస్తున్నా పత్రిక నవ తెలంగాణ, నిజాన్ని నిష్పక్షంగా.. నిర్భయంగా రాయడంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలని కోరుకుంటూ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక విలేకరులకు, యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు

కాంగ్రెస్ మండల అధ్యక్షులు చంద్రయ్య గారి అనంతరెడ్డి

నవతెలంగాణ తక్షణమే స్పందిస్తుంది

● డాక్టర్ సమ్మయ్య అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బోధన్ కోర్టు

నవతెలంగాణ-బోధన్



ప్రజా సమస్యలను వెలికి తీయడంలో, ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాయడంలో ప్రజాస్వామిక బద్ధంగా వ్యవహరిస్తుంది నవతెలంగాణ పత్రిక. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న పత్రిక నవతెలంగాణ ఒక్కటే అనడంలో ఎలాంటి సందేహం లేదు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికకు, నవతెలంగాణ సిబ్బందికి, జర్నలిస్టులకు శుభాకాంక్షలు.

నవతెలంగాణలో వార్తలు బాగా వస్తున్నాయి

● సింగడి పాండు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-బోధన్



ప్రస్తుత కాలంలో ఇతర పత్రికలకు ధీటుగా ప్రజా సమస్యలపై వార్తలు రాయడంలో నవతెలంగాణ ముందుంది. నవతెలంగాణ పత్రికలోనే ధీటైన వార్తలు చూస్తున్నాం. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై, వర్ధమాన రాజకీయాలపై నవతెలంగాణ మరిన్ని వార్తలు రాసి ముందుకు సాగాలని ఆశిస్తున్నా. నవతెలంగాణ పత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా

ప్రజలకు అండగా నవతెలంగాణ

నసురుల్లాబాద్ మాజీ సర్పంచ్ అరిగే సాయిలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్



పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందే విధంగా వార్తలు రాసేది నవతెలంగాణ దినపత్రిక మాత్రమే. ఈ రోజుల్లో ఒక్కో పత్రిక ఒక్కో పార్టీకి కొమ్ముకాసే విధంగా పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉన్నత వర్గాలకు కొమ్ముకాసే విధంగా కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వారిని చైతన్యం చేసే విధంగా నవ తెలంగాణ దినపత్రిక విలేకరులు పనిచేస్తున్నారు. వారందరికీ తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తుంది

● బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్

నవతెలంగాణ-నసురుల్లాబాద్



రాష్ట్రంలో అనేక పత్రికలు పనిచేస్తున్నాయి. అవి వాటి వ్యాపారం, రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి. వాటిలో నవతెలంగాణ పత్రిక మాత్రం కేవలం ప్రజల ప్రయోజనాల కోసం ముఖ్యంగా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపేలా వార్తలు రాస్తూ ఉంది. నవతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి. నవతెలంగాణ పత్రికలో పనిచేసే విలేకరులు, సిబ్బంది, పత్రిక యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

పేదల గొంతుకై నిలుస్తుంది

● ఎల్లారెడ్డి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏ.పి.ఎం) సంధ్యారాణి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



నవతెలంగాణ తెలుగు దినపత్రిక పేదల పక్షాన గొంతుకై నిలుస్తుంది. పేదప్రజల కష్టాలను గుర్తించి వారి సమస్యలను బహిర్గతం చేసే వార్తలు రాయడం అభినందనీయం. ప్రతిరోజు నవతెలంగాణ దినపత్రిక చదవడం వలన సమాజంలో నెలకొన్న సమస్యలను తెలుసుకోగలుగుతున్నాను. ఇదే తరహాలో కొనసాగుతూ విజయవంతంగా మరెన్నో వసంతాలు జరుపుకోవాలని కోరుతున్నాను.

కార్మికులకు అండగా నవతెలంగాణ

● ఎమ్మార్పీఎస్ ఎడపల్లి మండల అధ్యక్షులు టెంకటి సామేల్

నవతెలంగాణ-ఎడపల్లి



నవతెలంగాణ దినపత్రికను నేను ప్రతిరోజు చదువుతా. కార్మికులకు అండగా ఉంటూ అసంఘటిత కార్మికుల సమస్యలపై నిత్యం కథనాలను అందిస్తుంది నవతెలంగాణ. నవతెలంగాణ ప్రచురితమైన వార్తలకు కొన్ని సందర్భాలలో అధికారులు సైతం స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారు. నవతెలంగాణ దినపత్రిక ఇటు రైతులకు అటు కార్మికులకు అండగా ఉంటుంది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుంది.

ప్రజలకు బాసట నవతెలంగాణ

● ఎం.ఎస్.పి. రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

నవతెలంగాణ దినపత్రిక పాఠకులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నవతెలంగాణ దినపత్రిక ప్రతిరోజూ చదువుతాను. ఇందులో సమాజ మార్పు కోసం దోహదపడే వార్తలు వస్తాయి. పలు రకాల అంశాల మీద సమాచారం తెలుస్తుంది. ప్రజలందరికీ బాసటగా నిలుస్తుంది. వివిధ పత్రికలతో పోలిస్తే వాస్తవమైన వార్తలు నవతెలంగాణలో ప్రచురిస్తారు. ప్రజల సమస్యలను తెలియజేయడంలో ముందుంటుంది. ఇదే కోవలో ముందుకు సాగుతూ విజయవంతంగా కొనసాగాలని కోరుతున్నాను.

అన్ని రకాల వార్తలతో నవతెలంగాణ

● మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్

నవతెలంగాణ-నసురుల్లాబాద్



నవ ఆలోచనలతో రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, కళలు, వాతావరణం మొదలైన రంగాల వార్తలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు. అదేవిధంగా అంతర్జాతీయ, జాతీయ, స్థానిక వార్తల మీద అవగాహన కల్పించినందుకు నవతెలంగాణ పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు సిబ్బందికి కృతజ్ఞతలు. ఎండ, వాన, చలిని కూడా లెక్కచేయకుండా పోరాడి వాస్తవాల కోసం ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క రిపోర్టర్‌కు వందనాలు. భవిష్యత్తులో నవతెలంగాణ పత్రిక మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశిస్తున్నా.

ప్రజల పక్షం

● తానాకాలన్ తాజా మాజీ సర్పంచ్ పాల్దా భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి



నవతెలంగాణ తెలుగు దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తోంది. ఇటుప్రజాప్రతినిధులకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ.. ప్రజల మన్ననలు పొందుతోంది. నవతెలంగాణ దినపత్రికలో ప్రధాన సమస్యలను వార్త రూపంలో రాస్తే అధికారులు స్పందించి స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన సూచనలు చేస్తున్నారు. అసంఘటిత కార్మికుల సమస్యలపై పోరాడుతోంది నవతెలంగాణ. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల కోసం నిరంతరం పోరాడుతోంది. నవతెలంగాణ దినపత్రికను నేను నిత్యం చదువుతా. వాస్తవాలు రాసేది ఈ పత్రిక. తాను సర్పంచ్‌గా పనిచేసిన ఐదేళ్ల పదవి కాలంలో నవతెలంగాణ దినపత్రిక తాను చేస్తున్న అభివృద్ధి పనులపై స్పష్టంగా వార్తలు రాయడం పట్ల తనకు ఎంతో అభిమానం పెరిగింది.

కార్మికుల పక్షాన..

● బాన్సువాడ సిఐటియు నేత ఖలీల్

నవతెలంగాణ-నసురుల్లాబాద్



నవతెలంగాణ దినపత్రిక ప్రధానంగా సమాజంలోని కార్మికులు, రైతులు, యువకులు, అట్టడుగు వర్గాల, మహిళల గొంతుకగా పనిచేస్తుంది. పాలకవర్గాల విధానాల మూలంగా ఉత్పన్నమవుతున్న సమస్యలను, ప్రమాదాలను పసిగట్టి శ్రామిక ప్రజానీకానికి సమాచారం అందిస్తుంది. వారిని చైతన్య పరుస్తున్నది. కార్పోరేట్ అనుకూల విధానాలకు ప్రత్యామ్నాయంగా ప్రజల అనుకూల విధానాలను వార్తల రూపంలో ప్రచారంలో పెడుతుంది. నవతెలంగాణ దినపత్రిక రాబోయే రోజుల్లో మరింత పదునుగా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాం. నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

c
m
y
k

అనుక్షణం ప్రజలపక్షం

● సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నవతెలంగాణ పత్రిక అనుక్షణం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల పక్షపాతిగా పనిచేస్తోంది. ప్రజలకు మేలు చేసే అంశాలను ప్రచురిస్తుంది. కార్మికులు, రైతులకు అనుకూలంగా వ్యాసాలు ఉంటాయి. ప్రజలను ఎడ్యుకేట్ చేస్తూ చేసేలా విషయాలు రాస్తారు. జనాలకు అవసరమైన వ్యాసాలను వెలుగులోకి తీసుకొస్తున్నారు. బొగ్గు గనుల అంశం పైన అది తెలంగాణ రాష్ట్రానికి ప్రభుత్వానికి ఉంటే విద్యుత్ అవకాశాలు ఎక్కువగా ఉంటా యని, అది కేంద్రం చేతులకు వెళ్తే ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పింది. మహిళలకు సంబంధించిన విషయాల ను వారికి అవగాహన కల్పించే విధంగా కొన్ని ఘటనలను ప్రచురిస్తోంది. ఇవి ధైర్యం చెప్పే విధంగా ఉంటున్నాయి.



ప్రజల సమస్యలపై స్పందించే నవతెలంగాణ

● గవర్నమెంట్ ఆఫ్ రైల్వే నిజామాబాద్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సాయిరెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్



ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముందుకు వెళ్తున్న దినపత్రిక నవ తెలంగాణ. నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా పత్రికలో పనిచేస్తున్న సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రస్తుతం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మహత్యలు ఎక్కువగా చేసుకుంటున్నారు. చిన్న చిన్న కారణాలకు ఒత్తిడి లోనై రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడడం సరైనది కాదు. అందుకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించడానికి ఉన్నతాధికారులతో చర్చించి ఆత్మహత్యలు చేసుకోకుండా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నాం. అలాగే రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎవరు కూడా బంగారు ఆభరణాలు ధరించి ప్రయాణం చేయకుండా ఉంటే దొంగతనాలు అరికట్టవచ్చు. ప్రజల ఎవరికైనా రైల్వే స్టేషన్ పరిధిలో ఎలాంటి సమస్యలు తలెత్తిన 139కి ఫోన్ చేసి సమాచారం అందించాలి. ప్రతి ఒక్కరూ రైల్వే స్టేషన్లో టికెట్ తీసుకుని ప్రయాణించాలని కోరారు.













ప్రజల గొంతుక నవతెలంగాణ

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్



నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజా సమస్యలకు వేదికగా ప్రజల గొంతుగా నిలబడుతూ సమస్యల పరిష్కార దిశగా కథనాలను రాస్తూ ముందుకు వెళ్తున్న దినపత్రిక నవతెలంగాణ. తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా పత్రికలో పనిచేస్తున్న సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు. మరెన్నో మంచి మంచి కథనాలతో ఇంకా ప్రజలకు దగ్గర అవ్వాలి. ప్రగతి వైపు మాత్రమే దృష్టి సారించాలి. ఉద్యమాలకు నవతెలంగాణ ఒక సైన్యంగా ప్రశ్నించే గొంతుగా నిలబడుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో పాలకుల అడుగులకు మడుగులు ఒత్తేలా పలు మీడియా సంస్థలు పని చేస్తుండగా... అటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో సైతం ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజాకోణంలో కథనాలు రాస్తూ పరిష్కారానికి తన వంతు కృషి చేస్తుంది.

కార్మికుల కష్టాల్ని తెలిపే పత్రిక

- సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్



నవతెలంగాణ-కామారెడ్డి

నవతెలంగాణ పత్రిక పేద ప్రజలు, కార్మికుల కష్టాన్ని తెలిపే పత్రిక. బీద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరి గొంతును తమ గొంతులా మార్చి వార్తను అందిస్తున్నారు. ప్రజల సమస్యలపై కథనాలు రాస్తూ వాటి పరిష్కారానికి కృషిచేస్తోంది. కార్మికులు, కర్షకుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వారికి అండగా నిలుస్తోంది. మహిళల సమస్యలపై ప్రత్యేకంగా మానవిలో రాస్తూ వారిని చైతన్యం చేస్తోంది. క్రీడలు, సినిమాల వార్తలను ప్రచురిస్తూ యువతను ఆకట్టుకుంటోంది. నిత్యం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ... ప్రజలను వేల్కొపుతూ తన బాధ్యతను నెరవేరుస్తోంది. సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువెళ్తోంది. నిత్యం ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తూ పాలకులను అప్రమత్తం చేస్తోంది. నవతెలంగాణ విలేకరులకు, పత్రికను ఎల్లవేళలా ముందుండి నడిపిస్తున్న సిబ్బందికి నవతెలంగాణ 9వ వార్షిక శుభాకాంక్షలు. ఇదేవిధంగా ముందు ముందు కొనసాగించాలి.





ఏమరపాటుకు తప్పదు భారీ మూల్యం



- అత్యాశకు పోతే మోసమే
- సైబర్‌నేరాలగాళ్ల వలకు చిక్కొద్దు
- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే గమ్యానికి సురక్షిత ప్రయాణం

నవతెలంగాణ-ముప్కాల్

చిన్న చిన్న పొరపాట్లు.. కొన్ని సార్లు అతిపెద్ద ప్రమాదాలను తీసుకొస్తుంటాయి. అప్రమత్తంగా ఉండకుండా ఏమరపాటుతో ఉంటే.. భారీ మూల్యం చెల్లించకతప్పదు. ప్రస్తుత సమయంలో సైబర్ నేరాలతో పాటు రోడ్డు ప్రమాదాలు అధికంగా చోటుచేసు కుంటు న్నాయి. అత్యాశకు పోతే సైబర్ నేరగాళ్ల వలకు చిక్కినట్లే. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే.. అనుకోని ప్రమాదాల వల్ల గమ్యం చేరాల్సిన వారు దారి తప్పి అనుకోని దారులకు వెళ్తున్న ఘటనలు కోకొల్లలు. వీటికి తోడు మత్తుపదార్థాల సేవనం.. యువత నిండుజీవితానికి ముప్పుగా ఏర్పడుతుంది. మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల నివారణకు కలిసికట్టుగా కృషి చేయాల్సిన బాధ్యత అందరి మీద ఉంది. వీటిపట్ల దృష్టిసారించి నిరంతరం అప్రమత్తంగా ఉంటే అటు సైబర్ మోసాలతో పాటు రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని, యువత పెడదోవపడకుండా ఉండే అవకాశం ఉందని అటు అధికారులు, ఇటు పోలీసులు సూచిస్తున్నారు.

సైబర్ మోసాలపై జాగ్రత్తలు వహించండి

ఈ డిజిటల్ ప్రపంచంలో ఎంతో సమయాన్ని, శ్రమను అనుసరిస్తూ జీవనాన్ని కొనసాగిస్తూ ఉంటే అత్యాశకు పోయి నిర్లక్ష్యం, ఏమరుపాటు వల్ల మనం దాచుకున్న సొమ్ము దొంగల పాలవుతుంది. దీనికి కారణం మనకు వచ్చే అబద్ధపు ఫోన్ కాల్స్, మెసేజ్ ల వల్ల. అందుకే మనం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. అబద్ధపు కాల్స్ వచ్చినప్పుడు అధిక డబ్బులు తక్కువ సమయంలో వస్తాయని చెప్పడం వల్ల విని మోసాలకు గురవుతున్నాం. ఎదుటివారు మన సమాచారం తెలుసుకునే ప్రయత్నంలో బ్యాంకు నంబర్, ఓటిపిలు తెలపడంతో మన డబ్బులు బ్యాంకు నుంచి లూటీ అవుతున్నాయి. అలాంటి వారికి మన బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపిలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచిస్తున్నారు. సైబర్ మోసాలకు గురవుతున్న వారి పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం అనునిత్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అందుకు మండలాల్లో ప్రతి గ్రామంలో పోలీసు కళ బృందాల చేత గ్రామస్తులకు అర్థమయ్యేలా నాటికలు ప్రదర్శించి అవగాహన కల్పిస్తున్నట్లు ముప్కాల్ ఎస్ఐ భాస్కర చారి తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం అనేక సూచనలను అందించిన కానీ ప్రజలు ఆన్ లైన్ మోసాలకు గురౌతు, ఆ సమయంలో ఇంటి కుటుంబ సభ్యులను అదమర్చి యువత సూసైడ్ చేసుకున్న సందర్భాలు ఎన్నో వున్నాయని గుర్తుచేశారు. ప్రజలు ఇప్పటికైనా ఆన్ లైన్ మోసాలకు గురికాకుండా పోలీసు సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.



హెల్మెట్ తప్పక ధరించాలి

ఒకప్పుడు ఆనాటి రాజుల కాలంలో వాహనాలు ప్రమాదానికి గురై మృతి చెందిన ఆనవాళ్లు కనబడవు. యుద్ధ భూమిలో సైనికులు పోరాడి రక్త ముద్దతో ఆనవాళ్లు మాత్రమే మనకు తెలుసు. ప్రస్తుతం మనం ఒకచోటు నుంచి మరొక చోటికి వెళ్లేందుకు రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకున్నాం. రోడ్డుపై వాహనాలు వెళ్తున్న వేళ రోడ్డు ప్రమాదాలు జరిగి రక్తపు మరకలు ఏరులై పరుతుంది. రోడ్డుపై ప్రయాణించే సమయంలో ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి. ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే ఆయనపై ఆధారపడ్డ వారి బాధిత కుటుంబానికి చెందిన భార్య, పిల్లల జీవితాలు ప్రశ్నార్ధకమౌతాయి. అందుకు వాహనాలు నడిపే సందర్భంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని పోలీసు అధికారులు తెలియ పరుస్తున్న సూచనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా చట్టవ్యతిరేకమైన పనులని అన్నారు. మద్యం సేవించి రోడ్డుపై వెళ్తుంటే ఎదుటివారు సరైన మార్గంలో వస్తున్న ఆ సమయాన మనముస్న ఆ మత్తులో ప్రమాదానికి గురైయ్యే అవకాశం ఉంటుంది. కావున మద్యం సేవిస్తూ వాహనాలు నడపడం సరైంది కాదన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ భాస్కరా చారి. ముప్కాల్ ఎస్ఐ



జిల్లా, మండల ప్రజలకు పోలీసు శాఖ యంత్రాంగం ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై, పర్యాటక ప్రదేశాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచనలను అందజేస్తున్నాం. సీపీ ఆదేశాల ప్రకారం ఆగస్టు 15 నుంచి ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. ప్రతి రోజు రాత్రి సమయంలో పోలీసు సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తున్నాం. ఇంట్లో నగదు, ఆభరణాలు పెట్టడం కాకుండా, బ్యాంకులలో భద్రపరుచుకోవాలి. ఇంటి కుటుంబ సభ్యులు బయట ప్రాంతాలకు వెళ్తే ముందు పోలీసులకు ముందస్తు సమాచారం ఇస్తే బాగుంటుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద పర్యాటకుల పట్ల తగు జాగ్రత్తలు వహిస్తున్నాం.

పర్యాటక ప్రదేశాలతో జాగ్రత్తలు వహించాలి

ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్న సందర్భంలో చాలా మంది నీటి పరివాహక ప్రాంతాల్లో పర్యటించాలని ఉత్సాహంతో ఎదురుచూస్తు ఉంటారు. అలాంటి పర్యాటక ప్రదేశాలు కూడా మనుషుల ప్రాణాలను హరించుకపోవచ్చు. నీటి ప్రవాహం అనేది చూడటానికి చక్కటి వినోదాన్ని అందిస్తుంది. చిన్న,పెద్ద అనే తేడా లేకుండా అందర్నీ ఆ నీటి ప్రకృతి మనల్ని అబ్బురపరుస్తుంది. ఆ క్షణాన మనం నీటిలో గడపాలనే కోరిక ఒక చిన్న ఏమరుపాటుతో మన ప్రాణాలు ప్రమాదంలోకి నెట్టివేసేవారిమవుతాం. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సందర్శించడం కోసం మన రాష్ట్రం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తువుంటారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తే సమయంలో అధికారులు దిగువ ప్రాంతాల్లో ఉన్న వారికి సమాచారం అందిస్తారు. అయిన కొందరు వాటిని పక్కన పెట్టి నీటి అందాల మధ్య గడపడం, నీటి ప్రవాహం ఎక్కువై అట్టి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఆనవాళ్లు అనేకం ఉన్నాయన్నారు. మరి కొందరు గేట్లు ఎత్తిన సమయంలో వాటి దగ్గరగా ఉంటూ సెల్ఫీల మోజులో సైతం ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా అనేకంగా వున్నాయని ఈ సందర్భంగా పర్యాటకులకు గుర్తుచేశారు. పోలీసు యంత్రాంగం చూపిన విధానాలను పాటిస్తే నేరాలను, రోడ్డు ప్రమాదాలను కొంతమేరకైనా నివారించవచ్చని తెలియపరిచారు..

నవతెలంగాణకు సాటిలేదు

- ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఏ వార్త అయినా ప్రజలకు చేరవేసేది అది నవతెలంగాణకే సాధ్యం. సమస్యలపై వార్తలు రాయడంతో నవ తెలంగాణకు సాటిలేదు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ఒకపక్క అధికారులు, ప్రజలసమస్యలు, ప్రజాప్రతినిధుల వార్తలు రాయడం నవతెలంగాణకే సాధ్యం. 9 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న పత్రికకు యజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు.

అనునిత్యం ప్రజలపక్షం

- తహసీల్దార్ వెంకట్‌రావు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

అనునిత్యం ప్రజల పక్షాన ఉంటూ గ్రామీణ ప్రాంత ప్రజల సాధక బాధలను ఎప్పటికప్పుడు తెరపైకి తీసుకొస్తుంది. వస్తూ తాజా సమాచారాన్ని ప్రజలకు అందజేస్తుంది. రాబోవు రోజుల్లో ఈ పత్రిక ప్రజలకు మరింత చేరువకావాలి. గ్రామీణ ప్రాంతం నుండి మొదలుకొని దేశం మొత్తం తోపాటు ఇతర దేశాలలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుంచుతుంది. నవ తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి. 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా యజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు.

గ్రామీణ వార్తలకు ప్రాధాన్యతనిస్తోంది

- ఎంపిడిఓ లక్ష్మి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు. నవతెలంగాణ దినపత్రికలో నిత్యం మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం నెలకొన్న సమస్యలను సేకరించి ప్రచురించడం అభినందనీయం. నేను ప్రతిరోజు నవతెలంగాణ దినపత్రికను చదువుతాను. వార్తలు వాస్తవానికి దగ్గరగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడుతుంది. ఇదే క్రమంలో కొనసాగుతూ మరింత ముందుకు సాగాలని కోరుతున్నాను.

ప్రజలకు అండగా నవతెలంగాణ

- నసురుల్లాబాద్ మాజీ సర్పంచ్ అరిగే సాయిలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్



పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందే విధంగా వార్తలు రాసేది నవతెలంగాణ దినపత్రిక మాత్రమే. ఈ రోజుల్లో ఒక్కో పత్రిక ఒక్కో పార్టీకి కొమ్ముకాసే విధంగా పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉన్నత వర్గాలకు కొమ్ముకాసే విధంగా కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వారిని చైతన్యం చేసే విధంగా నవ తెలంగాణ దినపత్రిక విలేకరులు పనిచేస్తున్నారు. వారందరికీ తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధి

- నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న దినపత్రిక నవతెలంగాణ. నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజ వెంకట్ రెడ్డి తెలిపారు. తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ దినపత్రికకు, పత్రికలో పనిచేస్తున్న సిబ్బందికి నవతెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నవతెలంగాణ దినపత్రిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి అధికారులకు ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తున్న పత్రిక. గతంలో ప్రజాశక్తిగా ఉన్నటువంటి పత్రిక ప్రస్తుతం నవతెలంగాణగా రూపొంది మళ్లీ ప్రజల వద్దకు చేరుకుంటుంది. అదే నడవడికతో ముందుకు కొనసాగాలి. పత్రిక మరింత ముందుకు సాగాలి.

ప్రజాగొంతుక

● పూర్ణానందం- బీఆర్ఎస్ పార్టీ ఏర్గట్ల మండలాధ్యక్షులు



నవతెలంగాణ పత్రిక ఉద్యమాల కోసం పుట్టిన పత్రిక, ప్రజా గొంతుక, ఎవరికి తలొగ్గక సమస్యను పరిష్కరించే దాక బాధితుల పక్షాన నిలబడుతుంది. అధికార పక్షం, ప్రతిపక్షం అని తేడా లేకుండా అందరితో ఒకేలా వ్యవహరిస్తూ... ప్రజా గొంతుక వినిపిస్తుంది. ప్రజాశక్తి పత్రిక నుండి నవతెలంగాణ దాకా ఒకే దృక్పథాన్ని కొనసాగిస్తోంది.

నాటి నుండి నేటి వరకు జనం గొంతుక

● జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య

నవతెలంగాణ-కామారెడ్డి



ప్రజాశక్తి, నేడు తెలంగాణలో నవతెలంగాణగా ప్రజల గొంతుకై, పేద ప్రజల కోసం పనిచేస్తున్న నవతెలంగాణ విలేకరులందరికీ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. కొత్త కొత్త ఆలోచనలతో రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, కళలు, వాతావరణం మొదలైన రంగాల వార్తలు అందిస్తూ ముందుకు సాగుతున్న నవతెలంగాణ పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

పేదల పక్షాన నిలబడే పత్రిక నవ తెలంగాణ

● జిల్లా పరిషత్ సీఈవో చందర్ నాయక్



నవతెలంగాణ-కామారెడ్డి

పేద ప్రజల పక్షాన నిలబడే పత్రిక నవ తెలంగాణ పత్రిక. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నవతెలంగాణ తనదైన శైలిలో వార్తలను ప్రచురిస్తుంది. కామారెడ్డి జిల్లాలో వనమహోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం 26 లక్షల టార్గెట్‌ను పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి ఆధ్వర్యంలో చేపట్టనున్నాం. డీఆర్డిఏ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో 17, లక్షల 88వేల మొక్కలను నాటుతున్నారు. రూరల్ డెవలప్ కింద వివిధ మండలాల్లోని గ్రామాల్లో ఇంటికి ఆరు మొక్కల చొప్పున 10 లక్షల మొక్కలను అందించాం. ఇందులో నుండి 86శాతం మొక్కలు పంచడం, నాటడం పూర్తయింది. అటవీ శాఖకు లక్ష మొక్కలను, మున్సిపల్ పరిధిలో నాలుగు లక్షల మొక్కలు నాటడం జరుగుతుంది. మిగిలి ఉన్న 14 శాతం మొక్కలను నాలుగు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుంది. మండల ప్రత్యేక అధికారులు స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామాలలో ర్యాలీలు నిర్వహించడం, పాఠశాలలను సందర్శించడం, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామాల్లోని ప్రజలకు వివరించవలసి ఉంటుంది. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా పిచ్చి మొక్కలు తొలగించడం, తదితర కార్యక్రమాల నిర్వహించవలసి ఉంటుంది. ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్ల వెంట, కమ్యూనిటీల వద్ద మొక్కలు నాటుతున్నాం.

మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

మండల పరిషత్ అధ్యక్షులు లేకపోవడంతో మండల ప్రత్యేక అధికారులే అధ్యక్షుని స్థానంలో ఉండే గ్రామ, మండల స్థాయి అధికారులను అమ్మ ఆదర్శ పాఠశాలలు శ్రీ శక్తి యాక్టివిటీ కార్యక్రమాలతోపాటు వ్యవసాయ శాఖకు, మహిళా శక్తి, పారిశుధ్యం, విద్య, వైద్యం తదితర 29 శాఖలకు సంబంధించి పర్యవేక్షణ చేస్తాం. ఏ శాఖలోనైనా ఏదైనా ఇబ్బందులు ఉంటే జిల్లా సంబంధిత శాఖ జిల్లా అధికారులకు గాని కలెక్టర్ గాని తెలియజేస్తే ఆ సమస్యను పరిష్కరించుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

● జనని నాదం.. నవతెలంగాణ

● 9 ఏండ్లు పూర్తి చేసుకొని పదవ వసంతంలోకి..

అక్షర సమరం..



నవతెలంగాణ-నిజామాబాద్

నవతెలంగాణ.. సామాన్యుడి గొంతుక. కర్షక, కార్మికుడి హక్కుల పోరాట దీపిక.. ప్రతీ అక్షరం.. ప్రజల పక్షం.. అణగారిన వర్గాల కన్నీటి గాథలే కథనం. అన్యాయం, అనీతిపై అక్షర యుద్ధం. అనుదినం-జనస్వరం నవతెలంగాణ నినాదం. పత్రికల ప్రస్థానం లో తనకంటూ ప్రత్యేకను చాటుకుంటూ.. నిజాలను నిర్భయంగా చెబుతూ.. నిత్యం ప్రజలను విజ్ఞానం వైపు చైతన్యం చేస్తోంది నవతెలంగాణ. ప్రజలకు, ప్రభుత్వా నికి వారధిగా ఉంటూ ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గం చూపుతోంది. పాఠకులకు నిత్యం కొత్త విషయా లకు అందిస్తూ.. అందరి మన్ననలు పొందుతున్నది.

మీడియా యాజమాన్యాలు తమ విధేయతలనూ రాత్రికి రాత్రి మార్చుకొంటున్న పరిస్థితులూ నెలకొన్నాయి. ఇప్పుడున్న ఆర్థిక సంస్కరణల యుగంలో ఫైనాన్స్ పెట్టుబడులు, లాభాలను బట్టి తమ దిశను ఎప్పుడంటే అప్పుడు మార్చుకొంటున్న దారిలోనే మీడియా సంస్థలూ నడుస్తు న్నాయి. పత్రికారంగంలో భీష్మ పితా మహులుగా కీర్తిపొందిన ఎం.చలపతిరావు లాంటి వారు పత్రికలను గొలుసుకట్టు వ్యాపార సంస్థల కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలని సూచించారు. అలా చేయలేకపోతే పత్రికా స్వేచ్ఛ బతికిబట్టక ట్టదని ఆందోళన వ్యక్తం చేశారు. వారి మాటలు అక్షర సత్యాలు. వారి ఆశయాలకు, ఆకాంక్షలకు భిన్నమైన పరిణామాలు చోటుచేసుకు న్నాయి. పత్రికాముఖంగా ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే ఉదాత్త ఆశయాలకు సెలవుచీటీ ఇచ్చిన బడా పరిశ్రమాధిపతులు జర్నలిజం ముసుగులో తమ ధనార్జనకు, పదవుల సంపాదనకు, ఇతర వ్యాపారాల లాభార్జనకు మీడియా సాధనాలను ఉపయోగించడం నేటి నంస్కృతిగా మారింది. పర్యవసానంగా మీడియాలో వెలువడే పరస్పర విరుద్ధ వార్తలు, విశ్లేషణలు సామాన్య పాఠకులను గందరగోళానికి గురి చేస్తున్నాయి.

ప్రజల కోణంలోనే 'నవతెలంగాణ' ప్రయాణం

కోట్లు కుమ్మరిస్తేగానీ లభించని ఆధునిక టెక్నాలజీతో మూల మూలన ఉన్న పాఠకుడిని చేరుకోవాలనే వ్యూహంతో విస్తరిస్తున్న కార్పొరేట్ మీడియా సంస్థలు తమ ముద్రణా కేంద్రాలు, పత్రికలను మోసుకెళ్లే వాహనాలు, వాటి ఖర్చుకయ్యే భారీ పెట్టుబడులు ప్రజల గొంతుకను వినిపించా లనుకునే సంస్థల పాలిట గుది బండలయ్యాయి. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా న్యూస్ ప్రింట్ ధరలపైనా పాలకులు టాక్స్‌లు పెంచారు. దీంతో పత్రికలు ముద్రించడానికి అవసరమైన కాగితం ధర ఎప్పుడు పెరుగుతుందో తెలియని స్థితి ఏర్పడింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలిచ్చే ఆర్థిక వనరులతోనే 'అనుదినం.. జన స్వరం' అన్న ధ్యేయంతో "నవతెలంగాణ పురోగమిస్తోంది.

ఎలాంటి 'సెన్సేషనలిజానికి' స్పేస్ ఇవ్వకుండా వార్తలను యథాతథంగా ప్రజల దృష్టితో ప్రచురిస్తూ వార్తా విశ్లేషణలు, వ్యాఖ్యానాలు అందిస్తోంది. కేవలం ప్రజలు, శ్రేయోభిలాషుల మన్ననలు, వారి ఆర్థిక తోడ్పాటుతో 'నవతెలంగాణ" ప్రస్థానం సాగిస్తోంది. కరోనా సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకునీ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది త్యాగాలకోర్చి ప్రజల గొంతును కాపాడేందుకు యజ్ఞమే చేసి తనకంటూ ఓ ప్రస్థానాన్ని చాటుకుంటూ వస్తూ తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని ముందుకు సాగుతోంది నవతెలంగాణ.

సర్పంచ్ ఎన్నికలకు సై..



● ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు ● రిజర్వేషన్లపై వీడని ఉత్కంఠ..
● పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి ● కాటేపల్లి తండాలో సర్పంచ్ ఎన్నిక జరిగేనా?

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ ఏడాది జనవరి 31తో పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. జీపీలకు కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేపట్టింది. తాజాగా ఆ శాఖ ఉన్నతాధికారులు, బీసీ కమిషన్, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఆగస్టు మొదటి వారంలోపు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో శిక్షణ అందించేందుకు జిల్లా నుంచి ఐదుగురు డాటా ఎంట్రీ ఆపరే టర్లను (మాస్టర్ ట్రైనర్లు)గా ఎంపిక చేసి హైద రాబాద్‌కు పంపించాలని ఎస్ఈసీ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. పల్లెల్లో ఎన్నికల సందడి షూరూ కానుంది.. పోటీకి సై అంటున్న ఆశావాహుల్లో సర్కారు నిర్ణయం ఆనందం కలిగిస్తోంది.

మండలంలో ఇదీ పరిస్థితి..

మండలంలో 25గ్రామ పంచాయతీలుండగా వాటి పరిధిలో 208 వార్డులున్నాయి. ఇందులో 2018 ఎన్నికల్లో కాటేపల్లి తండాలో ఎస్టీ రిజర్వేషన్ రావడం వల్ల ఆ గ్రామంలో ఎస్టీలు ఎవరూ లేకపోవడంతో ఎన్నికలు నిర్వహించాల్సింది పోయి ఎంపీఓ ద్వారా గ్రామ అభివృద్ధికి అధికారులు పాటుపడ్డారు. కనీసం ఈ సంవత్సరమైనా మా గ్రామానికి ఎన్నికలు వస్తాయా లేదంటే ఇప్పటి ప్రభుత్వం రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగుతాయని చెప్పడం తో కాటేపల్లి తాండ గ్రామ ప్రజలు అయోమయంలో పడ్డారు.స్థానికుడు సర్పంచ్ గా లేకపోవడంతో గత ఐదున్నర సంవత్సరాల క్రితం తండా ఎలాగ ఉందో ఇప్పుడు అలాగే ఉందని తాండవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒకవేళ గనక తండాలో రిజర్వేషన్ మారకపోతే ఈసారి వచ్చే స్థానిక ఎన్నికలను తండావాసులు బహిష్కరిస్తారనే గుసగుసలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా తమ రిజర్వేషన్లు మార్చమని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు. వీటికి 2018లో ఎన్నికలు నిర్వహించగా ఈ ఏడాది జనవరి 31తో పాలకవర్గాల గడువు ముగిసింది. ఈ ఏడాది జనవరిలో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతున్న విషయం విదితమే. పంచాయతీలకు ఆరు నెలల పాటు పాలకవర్గాలు లేనట్లైతే కేంద్రం నుంచి అందాల్సిన నిధుల విడుదల నిలిచిపోయే అవకాశం ఉంది. ఇప్పటికే 15వ ఆర్థిక సంఘం నిదులు అందక పంచాయతీల్లో ఇబ్బందికర పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో జీపీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైన కసరత్తు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించింది.

ఏర్పాట్లపై యంత్రాంగం దృష్టి..

సచివాలయంలో తాజాగా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్రెడ్డి పంచాయతీ ఎన్ని కల ప్రక్రియ నిర్వహణపై ఆదేశాలు జారీ చేశారు.ఆగస్టు మొదటి వారంలోపు గ్రామ,వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు.రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ సైతం ఆలోపు చేపట్టాలని సూచించారు.సీఎం ఆదేశాలకను గుణంగా జిల్లాల్లోని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లా నుంచి ఐదుగురు డాటా ఎంట్రీ ఆపరేటర్లను మాస్టర్ ట్రైనర్లుగా ఎంపిక చేసి వారి వివరాలు సంపించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన పార్ల మెంట్, అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితా ఆధారంగా గ్రామాల్లో ఓటరు జాబితాలను ప్రకటించి వార్డుల వారీగా సిద్ధం చేయనున్నారు. పంచాయతీ ఓటర్లు 650 లోపు ఉన్నట్లైతే ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనున్నారు. 200 మందికి రెండు, 400 మందికి మూడు, 400-650 మందికి నాలుగు, 650కి మించితే మరో అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తోంది. గతంతో పోల్చితే వార్డు స్థానాల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

c
m
y
k

ప్రజా సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ దిట్ట

• నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రజా సమస్యలను వెలికి తీయడంలో నవతెలంగాణ ముందు వరుసలో ఉంటుంది. విజయవంతంగా 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ పత్రిక యజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు. అనుక్షణం ప్రజల పక్షం ఉంటూనే ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయినా వెలికితీస్తోంది. వాస్తవాలను ఉన్నది ఉన్నట్టుగా పత్రికల్లో ప్రచురించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడంలో ముందు వరుసలో నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది. రాబోయే రోజుల్లో పత్రిక మరింత రాటుదేలి ఎల్లవేళలా ప్రజాపక్షం ఉంటూనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఉద్యమాలకు ఊపిరి పోసిన పత్రిక

• సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



నవతెలంగాణ-కంఠేశ్వర్

కథనాల ద్వారా ఉద్యమాలకు ఊపిరి పోసిన పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని నిజామాబాద్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. నవతెలంగాణ దినపత్రికలో పనిచేస్తున్న సిబ్బందికి, విలేకరులకు నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమస్యలను వెతికి వార్తా కథనాల ద్వారా ప్రజల ముందుకు తీసుకువస్తుంది. ప్రజల పక్షాన ఉండి వాస్తవాలను వెలికి తీయడంలో కృషి చేసే పత్రికని, సమస్యలను వెలికి తీసి కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా పాటుపడుతున్న పత్రిక అని అన్నారు. మిగతా పత్రికలకు నవతెలంగాణ పత్రికకు చాలా తేడా ఉంటుందని, ప్రజల పక్షాన ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలందరినీ చైతన్యవంతులుగా చేయడం ఓ లక్ష్యంగా పనిచేస్తుంది. అలాంటి నవతెలంగాణ దినపత్రికను ప్రజలందరూ ఆదరించినప్పుడే మున్ముందు మంచి మంచి కథనాలతో నవ తెలంగాణ మరింత రాణిస్తుంది. వాస్తవాలను నిర్భయంగా రాస్తూ ఉద్యమాల్లో తమ వంతు బాధ్యతగా పనిచేస్తుంది.

సంపాదకీయం బాగుంటుంది

• ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

నవతెలంగాణ పాఠకులకు 9వ వార్షికోత్సవం శుభాకాంక్షలు. నవ తెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తలను ప్రతిరోజు చదువుతాను. దీని చదవడం వలన వాస్తవ సమాచారం లభిస్తుంది. సంపాదకీయంలో వచ్చే సమాచారం బాగుంటుంది. విద్యార్థుల కోసం, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగుల కోసం వివిధ సబ్జెక్టులలో బిట్స్ రూపంలో గానీ, సంక్షిప్త ప్రశ్న జవాబుల రూపంలో గానీ కనీసం వారానికి ఒక రోజైనా పేజీ గాని, అరపేజీ గాని కేటాయించి ప్రచురిస్తే బాగుంటుంది.

ప్రజలకు భరోసానివ్వాలి

• బాన్సువాడ డి.ఎస్.పి టి.సత్యనారాయణ



నవతెలంగాణ-నసురుల్లాబాద్

సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు, సమాజంలో అరాచకాలు, అసమాన తలపై నిర్భయంగా నవతెలంగాణ వార్తలు రాస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పత్రిక ఉండాలని కోరుతున్నాం. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

నేడు, రేపు నీటి సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలో అలీ సాగర్ మెయిన్ పైప్ లైన్ లీకేజీ కారణంగా నేడు, రేపు నగరంలో నీటి సరఫరాకు అంతరాయం కలగనున్నట్టు మున్సిపల్ కమిషనర్ మకరంద్ మంగళవారం తెలిపారు. 7న లతీఫ్ కాలనీ, డైరీ ఫామ్ ఏరియా, లాల్బాగ్, హతాయి గల్లి, ఆనంద్ నగర్, న్యాలకల్ రోడ్ ఏరియా, నాగారం, వడ్డెర కాలనీ, గంగస్థాన్, పంచాయతీరాజ్ కాలనీ, ఆటోనగర్, మాలపల్లి, దయానంద్ నగర్, ధర్మపురి హిల్స్, మిర్చి కాంపౌండ్, శాంతినగర్, నిజాం కాలనీ, 300 కోటర్స్, వెంగళరావు నగర్, స్లాటర్ హౌస్ ఏరియా, మహాలక్ష్మి నగర్, వినాయక్ నగర్ ఏరియాలో మంచినీటి సరఫరా నిలిచిపోనున్నట్టు తెలిపారు. 8న సుభాష్ నగర్, నాందేవాడ. అర్చన హాస్పిటల్ ఏరియా, గౌతమ్ నగర్, గోల్ హనుమాన్, కోట గల్లి, ఖిల్లాగుట్ట, బడా బజార్, కంటేశ్వర్, కంటేశ్వర్ గడ్డ, తిలక్ గార్డెన్, ఎల్లమ్మ గుట్ట, పోలీస్ లైన్, ప్రగతి నగర్, ఆటోనగర్, మిర్చి కాంపౌండ్, మాలపల్లి వినాయక్ నగర్ ప్రాంతాల ప్రజలు గమనించగలరని తెలిపారు.

ఈ ప్రాంతాలలో 17 వాటర్ ట్యాంకర్లను నీటి సరఫరా కోసం వినియోగించనున్నట్టు తెలిపారు. కావున ప్రజలందరూ నీటి సరఫరా అంతరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నవీపేట్



మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించే విధానాన్ని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీలో విద్యార్థుల శిక్షణను పరిశీలించి అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కళాశాలలో మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వృత్తి నైపుణ్యతను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారని దానికి అనుకూలంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, ఎంపీడీవో నాగనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ రావు నాయకులు పాల్గొన్నారు.

శిక్షణ ఇవ్వరు..ఉపాధి కల్పించరు

- ఉత్సవ విగ్రహంగా యువత శిక్షణ కేంద్రం
- కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్



గిరిజన యువత కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం

యువతకు స్వయం ఉపాధి కోర్సుల అవసరాలకు నిర్మించిన ప్రభుత్వ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంది. కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన భవనానికి ఆలనా పాలన కరువవడంతో పక్కా భవనంలో పిచ్చి మొక్కలు, గోడలు దెబ్బతింటున్నాయి. నసురుల్లాబాద్ మండల కేంద్రంలో 5 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన భవనం ఉత్సాహ విగ్రహం లాగా మారింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృషితో జిల్లాలోనే మొదటి యువత శిక్షణ కేంద్రం మంజూరు చేయించారు. దీనికి నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఇరిగేషన్ శాఖకు చెందిన కోట్ల విలువైన భూమిని గిరిజన శాఖకు కేటాయించి 5 కోట్ల రూపాయలతో 2021 లో అదు నూతన భవనం నిర్మించారు. ఇందులో ఉచిత భోజనం తో పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం కోసం యువత, యువతిల కోసం ప్రత్యేక హాస్టల్ వసతి కల్పించారు. కంప్యూటర్ శిక్షణ, ఆరోగ్య కార్యకర్తల శిక్షణ, ఇతర ఎన్నో శిక్షణ కోర్సులు ఉన్నాయి.

అపోలో ఆధ్వర్యంలో ...

అపోలో హాస్పిటల్ హైదరాబాద్ వారి అద్వరంలో 2022లో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం ద్వారా కొందరికి ఆరోగ్య కార్యకర్తల శిక్షణ ఇచ్చారు. తదుపరి వారికి హైదారాబాద్ లో శిక్షణ ఇస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు శిక్షణ నిర్వాహకులు తెలిపారు. యువత శిక్షణ కేంద్రానికి యువకులు ఆసక్తి చూపక పోవడంతో మూడు మాసాలకే అపోలో హాస్పిటల్ వారు నిష్క్రమించారు. ఇప్పటికీ నూతన భవనంలో శిక్షణ కోసం తెచ్చిన ప్రయోగం శాలలు, కంప్యూటర్ ల్యాబ్ ఇతర ఎన్నో సదుపాయాలు ఉన్నాయి.

అన్ని సౌకర్యాలు ఉన్నా ప్రభుత్వ నిధులతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న నూతన భావనలకు ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం , కింది స్థాయి ఉద్యోగులు ప్రభుత్వ భవనాలపై ఆసక్తి చూపడంలేదు. దాంతో ఆ భవనాలు కూడా పాడైపోతున్నాయి. ఇలా ప్రభుత్వ భవనాలకు ఆలనా పాలన కరువవడంతో శిథిలావస్థకు చేరాయి.

కొత్త భవనాలు లేక ఇబ్బందులు..

నసురుల్లాబాద్ మండలంలో జూనియర్ కళాశాల, ప్రభుత్వ మోడల్ స్కూల్, ప్రభుత్వ కస్తూర్బా ప్రభుత్వ పాఠశాల అవసరం ఉండగా, ప్రస్తుతం ఉన్న పోలీస్ స్టేషన్‌కు ప్రభుత్వ ఆసుపత్రికి, మహిళ శక్తి భవనం, వ్యవసాయ శాఖ కార్యాలయంకు పక్క భవనాలు లేవు. అద్దె భవనాల్లో ఉండి ఇరుకు గదుల్లో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

ప్రత్యామ్నాయ అవసరాలకు వినియోగించాలి

గ్రామానికి అనుకొని ఉన్న ఇరిగేషన్ శాఖ కు చెందిన కోట్ల విలువైన భూమిని యువత శిక్షణ కోసం గిరిజన శాఖకు కేటాయించారు. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోట్లాది రూపాయలతో నిర్మించిన నూతన భవనం నిరుపయోగంగా మారింది. ఈ శిక్షణ కేంద్రంలో ఎవరు లేక పోవడంతో భుత్ బంగ్లా లాగా మారింది. ప్రజల అవసరాల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలు కొన్ని కారణాలతో మూతపడ్డాయి. ఆ భవనాలను అలాగే వదిలేయకుండా ప్రత్యామ్నాయ అవసరాలకు వినియోగించాలని పలువురు కోరుతున్నారు. ఉన్న భవనాలను అలాగే వదిలేస్తే శిథిలమడం తప్పా ఏ మాత్రం ఉపయోగపడవని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏ శాఖకు అవసరమైన వాటిని ఉపయోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది. జిల్లా కలెక్టర్ స్పందించి నిరుపయోగంగా ఉన్న భావనలను ఉపయోగంలోకి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రొ.జయశంకర్ బాటలో సాగుదాం

- జయంతి వేడుకలో ఎమ్మెల్యేలు, కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



జయశంకర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని కంఠేశ్వర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ అందించిన సేవలను కొనియాడారు. అనేక వనరులు ఉన్నప్పటికీ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ఆశించిన రీతిలో అభివృద్ధి సాధించకపోవడానికి గల కారణాలను, తెలంగాణకు జరిగిన అన్యాయాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించడంలో జయశంకర్ కృతకృత్యులయ్యారని అన్నారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ప్రత్యేక రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం కొనసాగించారని అన్నారు. ఆయన ఆశయం అయిన తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పటికీ, అంతకు ముందే ప్రొఫెసర్ జయశంకర్ మృతిచెందడం ఎంతో బాధ కలిగించిందన్నారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తోందని అన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను శ్లాఘిస్తూ, జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌బాలికపై కౌన్సిలర్ లైంగికదాడి

- కారులో తీసుకెళ్లి అఘాయిత్యం

నవతెలంగాణ-బోధన్



వార్డు ప్రజలకు అండగా ఉండాల్సిన కౌన్సిలర్.. కామాంధుడు అయ్యాడు. బాలికకు మాయమాటలు చెప్పి కారు ఎక్కించుకొని బోధన్ శివారు ప్రాంతానికి తీసుకెళ్లి కారులో లైంగికదాడికి పాల్పడిన ఘటన నిజామాబాద్ జిల్లా బోధన్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బోధన్ పట్టణంలోని ఓ వార్డు కౌన్సిలర్ సోమవారం రాత్రి మైనర్ బాలికను సోమవారం రాత్రి తన కారులో ఎడపల్లి మండల పరిసర ప్రాంతంలో అనుమానాస్పదంగా కనిపించాడు. బాలిక భయంతో ఉండడాన్ని గుర్తించిన కొందరు యువకులు ఈ విషయమై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో లైంగికదాడి ఘటన వెలుగుజూసింది. లైంగికదాడికి పాల్పడిన సదరు ప్రజాప్రతినిధిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. కానీ కేసు వివరాలు వెల్లడించేందుకు పోలీసులు నిరాకరిస్తుండటం గమనార్హం. ఇలాంటి కేసుల్లో నిందితుల పేర్లు వివరాలు వెల్లడించే పోలీసులు.. ఈ ఘటనలో మాత్రం వివరాలు వెల్లడించకపోవడం గమనార్హం.

లైట్‌వేసే విషయంలో గొడవ..
అన్నను చంపిన తమ్ముడు

నవతెలంగాణ-బాన్సువాడ (నసూరుల్లాబాద్)



మృతిచెందిన కృష్ణ

అన్నదమ్ముల మధ్య చిన్న పాటి ఘర్షణ చోటుచేసుకోగా.. క్షణికావేశంలో అన్నను తమ్ముడు హత్య చేసిన ఘటన బాన్సువాడ మండలం పరిధిలోని దాల్మల్‌గుట్టలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. బాన్సువాడ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాన్సువాడ మండల పరిధిలోని దాల్మల్ గుట్టకు చెందిన వకీల్ కృష్ణ, వకీల్ రాజు ఇద్దరు అన్నదమ్ములు. సోమవారం రాత్రి కృష్ణ స్నానం చేయడానికి చీకటి ఉండడంతో తమ్ముడు రాజును లైట్ వేయమని కోరారు. ఈ విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ ఏర్పడింది. దీంతో రాజు క్షణికావేశానికి గురై మిషిన్ కత్తెరతో అన్న కృష్ణ మెడపై, తొడపై దాడి చేయగా ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు.

సోమవారం సాయంత్రం కృష్ణ మేస్త్రి పని ముగించుకొని స్నానం కోసం లైట్ వెయ్యాలని తమ్ముడు రాజును కేకలు వేసి అరవడం, తిట్టడంతో క్షణిక ఆవేశంతో అక్కడే ఉన్న మిషన్ కత్తెర అన్న కృష్ణ మెడ పై పొడవడంతో గాయంతో కృష్ణ పడి పోవడంతో 108 వాహనం లో బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కృష్ణ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీనితో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కృష్ణ తెలిపారు.

గిరిరాజ్ కళాశాల అభివృద్ధికి 200 కోట్లు కేటాయించాలి

- స్మార్ట్ సిటీ కాదు ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలి :ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న విఘ్నేష్

హరిరాజ్ కళాశాల అభివృద్ధికి 200 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించాలని, స్మార్ట్ సిటీ కాదు ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాందేవ్వాడలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలనీ ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలని డిమాండ్ చేశారు. దోస్త్ నోటిఫికేషన్ లో అనేక సీట్లు పెరిగాయని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడమే కాకుండా మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం కోసం ప్రభుత్వ హాస్టల్స్ నీ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు రాజు, వినీత్, జీషన్, అల్తమస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు తీర్చండి

- లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం
- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)

జిల్లా అధ్యక్షులు రమేష్‌బాబు హెచ్చరిక

నవతెలంగాణ-కంఠేశ్వర్



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన నాయకులు, కార్మికులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు తీర్చి కనీస వేతనం అమలు చేయాలని మున్సిపల్ యూనియన్ (సీఐటీయూ) జిల్లాఅధ్యక్షులు రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. నిజామాబాద్ మున్సిపల్ పరిధిలో పనిచేసే కార్మికులకు నెలనెలా ఇవ్వాల్సిన సబ్బులు నూనెలు, చెప్పులు సక్రమంగా ఇవ్వడం లేదని, వర్షాకాలం దగ్గర పడుతున్నప్పటికీ కార్మికులకు రైన్ కోట్లను ఇవ్వట్లేదని అన్నారు. అదేవిధంగా 2016లో సిడిఎంఆర్ హైదరాబాద్ వారి నుండి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు చనిపోయిన వారి అంత్యక్రియలు ఖర్చుల కొరకు 20000 రూపాయలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ నగరంలో ఇప్పటి వరకు 22 మందికి పైగా కార్మికులు చనిపోయిన వారి అంత్యక్రియ ఖర్చులు కూడా చెల్లించటం లేదని వాపోయారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో 100 మందికి పైగా కార్మికులు విధులను సక్రమంగా నిర్వహించనప్పటికీ వారి హాజరు మాత్రం వేసి వేతనాలు చెల్లిస్తున్నారని పనిచేస్తున్న కార్మికులపై పని భారం పెరిగి అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. పనిచేయని కార్మికులకు అధికారులు రాజకీయ నాయకుల అండ ఉండటం మూలంగా వారు ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతుందని విమర్శించారు.

అదేవిధంగా సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని అమలు జరపటం లేదని గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పట్టించుకోలేదని నేటి ప్రభుత్వం కూడా సమస్యలను పట్టించుకోవటం అన్నారు. లేదని జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికుల వేతనాలు చెల్లించటం లేదని ఆయన విమర్శించారు. వెంటనే జోక్యం చేసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆ లోపు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని లేనియెడల కార్మికులు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్‌కి వినతిపత్రం ఇచ్చి సమస్యలను వివరించారు. అనంతరం సమస్యలను నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు భూపతి, ఏకనాథ్, సంతోష్ గౌడ్ , సూర రవి, మహేష్, సైదవ, భూమయ్య సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ కాదు.. అరెస్ట్

- హైదారాబాద్ పోలీసుల అదుపులో పోస్టల్ ఉద్యోగి
- కిడ్నాప్ చేశారంటూ వదంతులు

నవతెలంగాణ-బాన్సువాడ (నసూరుల్లాబాద్)



పోస్టల్ ఉద్యోగిని తీసుకెళ్తున్న పోలీసులు

బాన్సు వాడ మండలం లోని కోనాపూర్ గ్రామానికి చెందిన పోస్టల్ ఉద్యోగి సాయినాథ్ కిడ్నాప్ కాలేదని హైదారాబాద్ కార్ఖాన ప్రాంత పోలీసులు అదుపులో తీసుకున్నారని తెలిసింది. ఈ విషయంపై బాన్సువాడ పట్టణ సిఐ కృష్ణను వివరణ కోరగా సాయినాథ్‌పై హైదరాబాద్ లోని కార్ఖాన పోలీస్ స్టేషన్‌లో ఫోర్జరీ కేసు నమోదు కావడంతో పోలీసులు విచారణ కోసం తీసుకెళ్లారు. ఉదయం నుంచి సాయత్రం వరకు పలు సోషల్ మీడియాలో కథనాలు ప్రచారం కావడంతో బాన్సువాడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ అదుపులో ఉంటే ముందుగానే కుటుంబ సభ్యులకు, భార్యకు సమాచారం ఇచ్చి ఉంటే ఇంత రాద్ధాంతం కాకుండానే పట్టణ ప్రజలు పోలీసుల అసహనం వ్యక్తం చేస్తున్నారు.

బాన్సువాడ పట్టణంలోని టీచర్ కాలోనిలో నివాసం ఉంటున్న సాయినాథ్‌ను మంగళవారం ఉదయం సుమారు 8-30 గంటలకు సాయినాథ్ ఇంటికి నలుగురు వ్యక్తులు బ్లూ కలర్ కారులో వచ్చారు. ఇందులో ఇద్దరు కారులో ఉండి, మరో ఇద్దరు సాయినాథ్ ఇంటికి వెళ్లి, సాయినాథ్ అని పిలువగా సాయినాథ్ ఇంట్లో నుంచి బయటకు రాగా ఇద్దరు యువకులు మెడ మీద చేయి వేసి నడుచుకుంటూ తీసుకువెళ్లి కారులో కూర్చో పెట్టుకుని తీసుకెళ్లారు. వెంటనే భార్య బాన్సువాడ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, బాన్సువాడ టౌన్ సిఐ కృష్ణ తన సిబ్బందితో వెళ్లి వివరాలను తెలుసుకున్నారు. తొలుత కిడ్నాప్‌గానే పోలీసులు సైతం భావించినట్టు సమాచారం. దీంతో సీసీ ఫుటేజీ, వివిధ కోణాల్లో సీసీ ఫుటేజీలు పరిశీలించారు.

రూ.25కే జాతీయ జెండా

- పోస్ట్ ఆఫీస్‌లో అందుబాటులో

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



రానున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిజామాబాద్ పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ కె జనార్ధన్ రెడ్డి జాతీయ జెండా లను పోస్టల్ డిపార్ట్మెంట్ లో ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకు వచ్చిందని మంగళవారం తెలిపారు. ప్రజలు తమ దగ్గరలోని పోస్ట్ ఆఫీసు లో జాతీయ జెండాని రూ.25లకు కొనుగోలు చేసుకోవచ్చని, ఆన్‌లైన్‌లో https://www.epost.gov.in లోను ఆర్డర్ పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన కేటీఆర్ తనయుడు హిమాన్ష

నవతెలంగాణ-మాక్లూర్



స్కూల్ వద్ద హిమాన్షు

మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి కేటీఆర్ తనయుడు హిమన్షు, టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ జాతీయ అధ్యక్షులు బిగాలా మహేష్ గుప్త తనయుడు అద్విత్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల గదుల వివరాలు, ఎంత మంది విద్యార్థులకు ఉపయోగ పడతాయో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్మించిన శ్రీ విఠలేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తిరుమల నర్సాగౌడ్, రాకేష్, అబ్బాన్న, లక్ష్మినారాయణ, అద్విత్ మిత్రులు పాల్గొన్నారు.

నేడు కాలువలకు ఎస్సారెస్పీ నీటి విడుదల

నవతెలంగాణ-ముప్కాల్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం ఉదయం 9గంటలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుండి లక్ష్మీ లిఫ్ట్ ద్వారా లక్ష్మీ కాలువతో పాటు కాకతీయ కాలువల నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొంటారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. అనంతరం బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు వెళ్తారని, అక్కడ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

రూ.43 కోట్లతో తాగునీటి విస్తరణ పనులు

- కలెక్టర్‌తో కలిసి పంపు హౌస్, వాటర్ ట్యాంకుల పరిశీలించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-ఆర్మూర్



ట్యాంకుల నిర్మాణాలు చేపట్టే స్థలాలు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

మున్సిపల్ పట్టణం పరిధిలో తాగునీటి సరఫరా విస్తరణ పనుల కోసం రూ.43 కోట్ల నిధులను వెచ్చించనున్నామని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ నిధులను కేటాయించినట్టు తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యేలు మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటించి తాగునీటి సరఫరా తీరుతెన్నులను పరిశీలించారు. సిద్దులగుట్టపై గల పంప్ హౌస్, హౌసింగ్ బోర్డు కాలనీ, ధోబీఘాట్ వాటర్ ట్యాంకులు, బాల్కొండ గుట్టపై గల మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకును సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి వనరులను పెంపొందించేందుకై అమృత్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు భాగస్వామ్యంతో ఆర్మూర్ మున్సిపాలిటీకి రూ. 43 కోట్ల నిధులను మంజూరు చేశాయని తెలిపారు. ఈ నిధులతో అవసరమైన చోట కొత్త ట్యాంకుల నిర్మాణాలు, పైప్ లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులు పూర్తయితే రానున్న మరో ఇరవై ఏళ్ల వరకు ఆర్మూర్ పట్టణంతో పాటు పెర్కిట్, మామిడిపల్లి తదితర ప్రాంతాల ప్రజలకు తాగు నీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాగా, ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంచర్లు ఏర్పాటు చేస్తున్న వారు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య, డీసీసీబి చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

శిథిలావస్థకు చేరిన నిర్మాణాలను తొలగించాలి

ఆలూరు ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్

ప్రభుత్వ విద్యా సంస్థలలో శిథిలావస్థకు చేరిన పాత భవనాలు, వాటర్ ట్యాంకులు వంటి నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఆలూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆర్డిఓ రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పుట్టిన అరగంటలోపు ముర్రుపాలు పట్టాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న మేయర్

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం గంగస్తాన్ ఫెజ్ -2 వివేకానంద ధ్యాన మందిరంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నగర మేయర్ నీతూ కిరణ్ , మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఆకుల లలిత, మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మీ, జిల్లా సంక్షేమాధికారిణి యస్కే రసూల్ బి, డిప్యూటీ డీ యం అండ్‌హెచ్‌వో అంజనా హజరై తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పుట్టిన గంట లోపల తల్లిపాలు పట్టడం పైన, ముర్రుపాల ప్రాముఖ్యత పైన, ఆరునెలల వరకు కేవలం తల్లిపాలుమాత్రమే పట్టడం పైన, ఆరు నెలల తర్వాత అనుబంధ పోషకాహారం తినిపించడం పైన అంగన్వాడీ టీచర్లకు, గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌కే ఆసుపత్రి యండి దీపక్ రాథోడ్, సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ ఆఫీసర్ ధర్మా నాయక్, నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ సిడిపివో జి.నందిని, ఐసిడియస్ సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బోనాల సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వడ్డర కాలనీలోగల ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మంగళవారం బోనాల పండుగ ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. రోటరీ అధ్యక్షులు రజనీష్ కిరాడ్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆట పాటలు కూడా చాలా అవసరమని గుర్తించి, ప్రైమరీ స్కూల్‌లో బోనాల పండుగ నిర్వహించి, పండుగ విశిష్టత తెలియజేయడంతో పిల్లలు ఎంతో హుషారుగా నృత్యాలు చేసి సంతోషంగా గడిపారన్నారు. రోటరీ సభ్యులు సి ఏ,ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ తాము ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంతటి మంచి హెూదాలో ఉన్నామని తెలిపారు. మీరు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. అనంతరం పిల్లలందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు రజనీష్ కిరాడ్,సెక్రెటరీ రాస ఆనంద్, కోశాధికారి పిట్ల శశిధర్,ఈరవత్రి రాజశేఖర్, ఖాందేష్ సత్యం, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్



రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, ఆధ్వర్యంలో పట్టణంలోని జిరాయత్ నగర్‌లోగల విద్యా హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన 'అవ్వకు బువ్వ కార్యక్రమంలో భాగంగా పేదలకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా 52 మంది పేదవృద్ధులకు బియ్యం అందజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్, ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందామ్ నరహరి, శ్రీకాంత్, కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వహక కార్యదర్శులు బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం, తులసి పట్వారి, సంయుక్త కార్యదర్శి మీరా శ్రావణ్, సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇంచార్జీ ఎస్ఐ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం..నగరంలోని నాందేడ్ కు చెందిన కొట్టూరి శ్రీనివాస్ (45) మంగళవారం నీటి కుళాయికి మోటర్ పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో కుప్పకూలాడు. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారని మూడవ పోలీస్ స్టేషన్ ఇన్చార్జి ఎస్సై నరసయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్ఐ నర్సయ్య మంగళవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన నాళ్ళబోతుల నారాయణ(47) సోమవారం మద్యం సేవించి ఇంటి ముందు గల కల్వర్టుపై కూర్చున్నాడు. తూలుతూ వెనకకు పడిపోయాడు. తలకు బలమైన గాయం తగిలింది. కుటుంబీకులు గమనించే సరికి మృతి చెందాడు. మృతుడు ప్రకాశం జిల్లాకు చెందిన వ్యక్తి అని, మేస్త్రి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి పరిశీలించి శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వివాహితను కాపాడిన ఎస్ఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్

రైలు కింద పడి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఓ వివాహితను నిజామాబాద్ రెండవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాము కాపాడారు. రెండవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరంలోని హైమద్ పుర కాలానికి చెందిన ఓ వివాహిత కుటుంబ కలహాలతో సోమవారం ఇంట్లో నుంచి బయటకు వెళ్ళింది. దీంతో భర్త రెండవ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆ వివాహిత ఫోన్ జీపీఎస్ లొకేషన్ ఆధారంగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో సమీపంలో ఉన్నట్లు గుర్తించారు. రెండవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాము తన సిబ్బంది కలిసి అక్కడికి చేరుకొని గాలించారు. సదరు వివాహిత రైలుకు ఎదురుగా వెళ్తున్నట్లు గమనించారు. హుటాహుటిన వెళ్లి వివాహితను రక్షించినట్లు తెలిపారు. ఎస్ఐ రాము బాధిత మహిళకు కౌన్సెలింగ్ నిర్వహించి పంపించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ కంఠేశ్వర్


నగరంలోని ఆరవ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు ఆరవ పోలీస్ స్టేషన్ ఎస్సై మొగులయ్య తెలిపారు. ఎస్ఐ మొగులయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తిని, వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఆటోను తప్పించబోయి లారీ బోల్తా

తప్పిన పెను ప్రమాదం

రోడ్డు ప్రక్కన షాపుల రేకుల షెడ్లు ధ్వంసం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



బోల్తాపడిన లారీ

మండల కేంద్రంలోని 63 నంబర్ జాతీయ రహదారి ఉప్లూర్ చౌరస్తా వద్ద మంగళవారం ఉదయం డ్రింకింగ్ వాటర్ సప్లై చేసే ఆటోను తప్పించిపోయి ఐషర్ లారీ బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... వైజాగ్ నుండి మిరపకాయల లోడుతో కరీంనగర్ వైపు ఐషర్ లారీ వెళ్తుంది. ఉప్లూర్ చౌరస్తా వద్ద ఓ హెూటల్ కు డ్రింకింగ్ వాటర్ సప్లై చేసిన ఆటో డ్రైవర్ జాతీయ రహదారిపై వస్తున్న వాహనాలను గమనించకుండానే ఆటోతో రోడ్డు పైకి వచ్చేశాడు. ఒక్కసారిగా ఆటో రోడ్డుపైకి రావడంతో ఆటోను తప్పించబోయిన లారీ డ్రైవర్ సడన్‌గా బ్రేకులు వేసి ఎడమవైపు స్టీరింగ్ తిప్పడంతో ఆటో ముందువైపు కొద్దిగా తగిలి లారీ బోల్తా పడి దూసుకెళ్లింది. ఎడమవైపు నుండి వెళ్తున్న లారీ బోల్తా పడి కుడివైపు దూసుకెళ్లి సమీపంలో ఉన్న షాపుల ముందు వేసుకున్న రేకుల షెడ్లను ధ్వంసం చేసి ఆగిపో యింది. లారీ బోల్తా పడి దూసుకెళ్లిన సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనం రాకపోవడం, ప్రజలు ఎవ్వరు రోడ్డుపై లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ఆటో ముందు భాగం దెబ్బతినగా, ఐచర్ లారీకి ఎక్కువ నష్టం వాటిల్లింది. లారీ డ్రైవర్ కు ఇలాంటి దెబ్బలు తగలనప్పటికిని షాక్ కు గురవడంతో 108 వాహనంలో మెట్ పల్లి ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్ సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న సమయంలో భారీ క్రేన్ సహాయంతో బోల్తా పడ్డ లారీని సరిచేసి, లాకెళ్లి పోలీస్ స్టేషన్ వద్ద ఉంచారు.

డిసిఈబి సెక్రటరీ సీతయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్‌లో గల స్నేహ సొసైటీ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆవరణంలో విద్యార్థుల మధ్య నిజామాబాద్ డిసిఈబి సెక్రటరీ సీతయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భారత రాజ్యాంగ ప్రవేశ పుస్తకాలు, స్నాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, మాజీ కౌన్సిలర్ సాయికుమార్ హెచ్ఎం యూనియన్ ప్రెసిడెంట్ మోహన్, హెచ్ఎం యూనియన్ నాయకుడు సురేష్, ఉపాధ్యాయులు మోడల్ స్కూల్ సాయిలు, ప్రిన్సిపాల్ సిద్దయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్‌బీఎల్ బ్యాంక్ 81 వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణకంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని వర్ని రోడ్ లో గల ఆర్బి ఎల్ బ్యాంక్ నందు 81 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేర్ల దయానంద్ హాజరై వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఆర్బిఎల్ బ్యాంక్ నమ్మకమైన బ్యాంక్ అని, రిజర్వ్ బ్యాంక్ గుర్తింపబడిన బ్యాంక్ అని, బ్యాంకు అత్యధిక వడ్డీలు ఇస్తూ సురక్షితమైన ప్రజల బ్యాంకు అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత బ్యాంకు మేనేజర్ సాయి ప్రసాద్ వ్యవహరించారు. ప్రజలకు ఇంటి వద్దకే బ్యాంకు సేవలు అందిస్తుందన్నారు. సమావేశంలో ప్రకాశ్ గౌడ్ ఇంజనీర్, నారాయణ, నారాయణ, శ్రీనివాస్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగస్వాములు కావాలి

జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి సాయాగౌడ్

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి :స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సాయాగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయాగౌడ్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిబ్బంది, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. పారిశుధ్యాన్ని పరిశీలించారు. అనంతరం బతుకమ్మ చెరువు వద్ద గ్రామ స్థాయి సభ్యులతో పరిశీలించి సూచనలు చేశారు. ఉప్లూర్ గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, ఇండ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో అధికారులు, గ్రామస్తులు ర్యాలీలు నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం కుంట గంగారెడ్డి, గ్రామస్థాయి నిర్వహణ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముప్కాల్:'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం 'తాగునీరు-వర్షపునీటి' సంరక్షణపై కార్యక్రమాలు చేపట్టినట్లు ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్, ఎంపీవో యం.డి.గౌస్ మోహిమోద్దీన్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని కొత్తపల్లి, వేంపల్లి, నాగంపేట్, నల్లూర్, వెంచిర్యాల, రెంజర్ల గ్రామాల్లో 'తాగునీరు-వర్షపునీటి' సంరక్షణపై కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంక్ లను శుభ్రపరుస్తూ, దోమలు, చీమల నివారణకు చర్యలు తీసుకున్నారు. వర్షపు నీటిని సంరక్షణకు తగు జాగ్రత్తలు వహించారు. ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.



భీంగల్ రూరల్ : మొక్కలు నాటుతున్న అధికారులు



ఆర్మూర్: గొవింద్‌పేట్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు, సిబ్బంది



నిజామాబాద్‌సిటీ : నగరంలోని ఏడో డివిజన్‌లో

భీంగల్ రూరల్:స్వచ్ఛదనం-పచ్చదనం రెండవ రోజులో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ పల్లికొండ లింగాపూర్, బెజ్జోర గ్రామాలను సందర్శించారు. గ్రామాల్లో పారిశుధ్యం, స్వచ్ఛత గురించి గ్రామస్తులకు, సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. ఉపాధి పథకంలో చెరువు కట్టల పైన ఈత ప్లాంటేషన్ చేపట్టారు. జయశంకర్ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో, పల్లికొండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో జీ నర్సయ్య సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి :ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని గ్రామాలను అభివృద్ధి చేయాలని మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. మండలంలోని మునిపల్లి నల్లగుట్ట తండా లక్ష్మాపూర్ గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి పాల్గొని మునిపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో మొక్కలను నాటారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం అనే కార్యక్రమంలో ప్రతి గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ పరిశుభ్ర త గురించి తెలియజేస్తూ పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను పరిశీలిస్తూ ట్యాంకులను పరిశుభ్రం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంపీఓ యూసుఫ్ ఖాన్, ఏపీఎం రవీందర్ రెడ్డి, ఏపీఓ రవి, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

ధర్పల్లి ::పచ్చదనం-స్వచ్ఛదనంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను మరియు చెత్తను తొలగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారని అయన తెలిపారు.

ఏర్గట్ల:మండలంలోని తాళ్ళ రాంపూర్, గుమ్మిర్యాల్ గ్రామాల్లో పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమాల్లో డీఆర్డీఓ పీడీ సాయగౌడ్ పాల్గొని మొక్కలు నాటారు. తాళ్ళ రాంపూర్ లో విద్యార్థులకు 2వ విడతగా పంపిణీ చేయబోయే ఏకరూప దుస్తుల కుట్టుపనిని పరిశీలించారు. గుమ్మిర్యాల్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిలో పాల్గొన్న అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. హార్టికల్చర్‌లో నాటిన మొక్కలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శివకృష్ణ, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్,ఏపీఎం శ్యామ్, సీసీలు సంతోష్, నవీన్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, కారోబార్లు పాల్గొన్నారు.

ఆర్మూర్ :మండలంలోని గోవింద్ పెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రమేష్ పాల్గొని చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు. వర్షాలు అధికంగా కురుస్తాయని రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటడం వల్ల ప్రయాణికులకు చల్లదనాన్ని ఆహ్లాదాన్ని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస, స్పెషల్ ఆఫీసర్ హరీష్ కుమార్, సెక్రటరీ సుకన్య రెడ్డి, వీఆర్వో రాజేశ్వర్, కారోబార్ మనోజ్, హెచ్ఇఓ నాగరాజు రవి, పీహెచ్ఎస్ ఆనవాల ఫార్మసిస్ట్ లక్ష్మణ్, ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల జీవన భృతి పెంచాలి

నవతెలంగాణ-నందిపేట్

బీడీ కార్మికులకు జీవన భృతిని చేయూత పథకం కింద రూ: 4000 కు పెంచాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులు ర్యాలీని నిర్వహించారు.



సిరికొండ : ధర్నా చేస్తున్న నాయకులు

మండల బీడీ కార్మికులందరూ టెలిఫోన్ బీడీ కంపెనీ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ ఆనంద్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ... బీడీలు చుట్టే కార్మికులకు నెలలో 8 నుండి 12 రోజులు మాత్రమే పని దొరుకుతుందన్నారు. ఉత్పత్తి పెంచి పని దినాలు పెంచాలని, కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతనాలను సవరించాలని తెలిపారు. 14 సంవత్సరాల నుండి ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీడీ కార్మికులకు 1000 బీడీలకు 249,99 రూపాయలను మాత్రమే చెల్లిస్తున్నారని, ఇలా వేయి బీడీలకు160.30 నష్టంతో నెలకు4297.80 నష్టపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు డి. రాజేశ్వర్, మండల కార్యదర్శి సాయి రెడ్డి, ఏ పీకే ఎం ఎస్ జిల్లా నాయకులు కే గంగాధర్, మండలంలోని శివాజీ, టెలిఫోన్, దేశాయ్, కుర్ల బీడీ కంపెనీల కార్మికులు పాల్గొన్నారు.

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని, వాటిని నెరవేర్చకుంటే ఆందోళనలకు పూనుకుంటాం అని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పిట్ల రామకృష్ణ అన్నారు. మంగళవారర మండల కేంద్రంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ రవీందర్ రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్, సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు దామోదర్, బాబన్న మండల నాయకులు రమేష్, లింబాద్రి, కిషోర్, కట్టరాములు, కిషోర్, ఆశిస్, బాల్ రెడ్డి, ఎర్రన్న, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీడీ కార్మికులను ఆదుకోవడానికి 4000 రూపాయల జీవనభృతిని ఇస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న ఇంతవరకు జీవన భృతి అమలు చేయకపోవడం విచారకరమని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న అన్నారు. బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇందల్ వాయి ఆర్టీసీ బస్టాండ్ నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి డిప్యూటీ తహసిల్దార్ శైలజకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. బీడీ పరిశ్రమలోని అన్ని కేటగిరీల వారికి జీవనభృతిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ యూనియన్ జిల్లా కోశాధికారి కిషన్, ఏఐపిఎం కేఎస్ జిల్లా అధ్యక్షులు సాయ గౌడ్, జిల్లా నాయకులు మురళి, మోహన్, కార్మికులు పాల్గొన్నారు.

ఆర్మూర్:సిపిఐఎంఎల్ మాస్‌లైన్, ప్రజాపంథా పార్టీ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మంగళవారం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ కార్యదర్శి బి, కిషన్, నాయకులు మచ్చర్ల రాజన్న, ఏపీ గంగారం మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక రకాల హామీలు , గ్యారెంటీల పేరుతో ఇచ్చిందని తెలిపారు. వాటిని అమలుచేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు ఏం నరేందర్, అమీనాపూర్ రమేష్, పుప్పాలపల్లి సాయిలు, అనిల్ కుమార్, లక్ష్మి, సునీత, పద్మ నాయకులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ ఆర్మూర్



గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాసిల కోసం 'ప్రత్యేక సంక్షేమ బోర్డు" ఏర్పాటుకు చర్యలు తీసుకోవడానికి చొరవ తీసుకొని , తెలంగాణ గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని గల్ఫ్ కార్మికుల సమస్యలు ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడు అన్నారు. మంగళవారం బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డిని మండలంలోని అంకాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహంలో కలిశారు. గల్ఫ్ కార్మికులకోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎన్నారై పాలసీ కోసం ప్రతిపాదనలు సమర్పించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నారై పాలసీ ప్రకటించబోతుందన్నారు. గల్ఫ్‌లో మృతి చెందిన వారికి 5 లక్షల నష్టపరిహారము, తిరిగి వచ్చిన వారికి పునరావాసం తదితర డిమాండ్లు నెరవేర్చడానికి ప్రస్తుత బడ్జెట్ లోనే 500 కోట్లు కేటాయింపజేయాలని మాజీ మంత్రికి వివరించారు.

ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పది

మండల విద్యాధికారి ఆంధ్రయ్య

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు

నవతెలంగాణ కమ్మర్ పల్లి

ఉపాధ్యాయులకు చాలా గొప్పదని, ఉపాధ్యాయ వృత్తి ద్వారా పొందిన తృప్తి ఇతర ఏ వృత్తి ద్వారా పొందలేమని మండల విద్యాధికారి ఆంధ్రయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చౌట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఎంఈఓ అధ్యక్షతన వీడుకోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య త్రిలోచన్, షాదుల్లా, సాయన్న గంగాధర్, ప్రేమలత, గీత, నవ్య లను ఘనంగా సన్మానించారు. శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి విద్యార్థులు మాట్లాడిన మాటలు అందరి హృదయాలను కదిలించాయి. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, బంతిలాల్, శ్రీనివాస్, రాజు, రమేష్, శ్రీలత, నాగేష్, మమత, ప్రవళిక, వర్ష అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పరామర్శ



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ లో మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఉప్లూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అవారి మురళి, మాజీ అదనపు ప్రభుత్వ న్యాయవాది అవారి రమేష్ వాళ్ల నానమ్మ అవారి గంగుబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వారిని పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల రాజా గౌడ్, మాజీ ఎంపీటీసీ పిప్పెర అనిల్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుల కాలేరు శేఖర్, కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలావత్ ప్రకాష్, నాయకులు అవారి గంగారెడ్డి, రవీందర్, నోముల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను సందర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ



ప్లాంట్‌ను పరిశీలిస్తున్న సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్, నాయకులు

మండల కేంద్రంలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను మంగళవారం మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సందర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపడుతున్న అమృత్ స్కీం 2.0 లో భాగంగా ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు 43 కోట్లతో వ్యయంతో రాబోయే 20 సంవత్సరాల వరకు తాగునీరు అందించే లక్ష్యంతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటును సందర్శించారు. మండల కేంద్రంలో ఉన్న ఈ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించిన తాగునీటి కోసం గతంలో ఏర్పాటు చేశారు. ప్లాంట్ లో ఉన్న ఫిల్టర్ బెడ్ లో నీటిని శుద్ధి చేస్తున్న విధానాన్ని, పంప్ హౌస్ పనితీరును, వాటర్ పైప్ లైన్ తదితర వాటిని తనిఖీ చేశారు. రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీరు సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరచాలనే ఉద్దేశంతో వారు సందర్శించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ఆర్డీవో రాజా గౌడ్ , ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు, ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య- అయ్యప్ప శ్రీనివాస్,బాల్కొండ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

పలువురికి ఎమ్మెల్యే వేముల పరామర్శ

నవతెలంగాణ-ఏర్గట్ల



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వేముల

మండలంలోని పలు పలుబాధిత కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. తాళ్ళ రాంపూర్ గ్రామంలో రాంపెల్లి లక్ష్మీపతి అమ్మ చనిపోవడంతో వారి కుటుంబాన్ని, ఏర్గట్లకు చెందిన పీఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య భార్యకు ఆరోగ్యం బాగులేకపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఏర్గట్ల మాజీ సర్పంచ్ జక్కుల పెద్ద భూమయ్య భార్య చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని, తునికి గంగారాం తల్లి చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన శంకర్ గౌడ్ భార్యకు కాలికి గాయం కావడంతో ఆయనను, ఆయన కుమారుడు రాజును పరామర్శించి వైద్యఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జిల్లా సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్ తో ఫోన్ లో మాట్లాడారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం,మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్,బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, కొలిప్యాక శ్రీనివాస్, కూశ లింబాద్రి, కుమ్మరి సహదేవ్, దేవుడు నర్సయ్య రొక్కెడ మోహన్, అట్ల పోచయ్య, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
కామారెడ్డి
11
బుధవారం | ఆగస్టు 07, 2024 | www.navatelangana.com

డెంగీ ప్రివెంటివ్ హెూమియోపతి మెడిసిన్ 200 మందికి అందజేత



మెడిసిన్‌ను అందజేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-కామారెడ్డి

పట్టణంలో గల కల్కినగర్ 3వ వీధిలో అభయాంజనేయ స్వామి ఆలయం ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర హెూమియో క్లినిక్ వారి తోడ్పాటుతో డెంగ్యూ ప్రివెంటివ్ హెూమియోపతి మెడిసిన్ 200 మంది కుటుంబాలకు మంగళవారం ఉచితంగా అందజేశారు. ప్రముఖ సీనియర్ హెూమియో వైద్య నిపుణులు డాక్టర్ పల్స హరీష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ గుళికల వేసుకోవడం వల్ల దోమల కొట్టిన డెంగ్యూ వ్యాధి రాదన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబీర్ రాజేందర్ రావు, సాయగౌడ్, పోతురాజు వెంకటేష్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ప్రత్యేక సమావేశం

- సూచనలు ఇచ్చిన వైద్య అధికారులు



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు వైద్య అధికారులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలను మంగళవారం చేశారు. ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా వారు ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గర్భిణీ బాలింత మహిళల పౌష్టికాహారం పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిని ప్రమోదిత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి చింతాల శ్రావణ్‌కుమార్, పిహెచ్‌న్ రాణి, ఆరోగ్య సూపర్‌వైజర్ మాలంబి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



కామారెడ్డి: మొక్కకు నీరు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కలెక్టర్



వర్ని: మొక్కలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



బోధన్‌లో...



కోటగిరిలో...

ప్రతి ఇంటి ఆవరణంలో మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్
- పచ్చదనాన్ని పరిరక్షించాలి

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రతి ఇంటి ఆవరణంలో మొక్కలు నాటి, పచ్చదనాన్ని పరిరక్షించాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద 75 వనమహెూత్సవ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పచ్చదనం, పరిశుభ్రత, పచ్చదనాని పరిరక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో వీరి వీరిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, పోలీస్, అంగన్వాడీ మెప్మా, ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.

మొక్కలను పరిశీలించిన అదనపు కలెక్టర్

వర్ని : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ అక్షిత్ మండల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలో నర్సరీలను వనంహెూత్సవానికి సిద్ధంగా ఉన్న మొక్కలను పరిశీలించారు. ప్రధానంగా ప్రతి గ్రామంలో కూడా పరిశుభ్రతను పాటించాలని ప్రజల ఆరోగ్యల క్షేమం కోసం పంచాయతీ కార్మికులచే పనులు చేయించుకోవాలని సూచించారు. ఆయనతో పాటు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సాయిలు, ఏపీవో మంజుల, పంచాయతీ సెక్రెటరీ సాయిలు, తదితరులు ఉన్నారు.

గాంధారి: మండలంలోని కరక్ వాడి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కరక్ వాడి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లు పెంచి బావి తరాలకు మంచి వాతావరణం నెల కొల్పాలని ఆయన అన్నారు.

కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మాజి భాస్కర్‌రావు, ఆశ వర్కర్ శివానిలా, వివో రోజా, శ్యామరావు, కమలాకర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ : మండలంలోని మల్లూరు గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మండల ప్రజాపరిషత్ అధికారి గంగాధర్ పర్యవేక్షణ చేపట్టారు. గ్రామంలోని శానిటేషన్ పనులను, వాటర్ ట్యాంకులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉంచాలని ఆయన గ్రామపంచాయతీ సిబ్బందికి తెలిపారు. పచ్చదనమైన మొక్కలను పెంచుతూ ఉండాలని ఆయన పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

మద్నూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు చేపట్టే మీ సేవలు అభినందనీయమని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తెలిపారు. మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలపై అధికారికంగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల శుభ్రత కాలుష్య నివారణ కోసం మీరు చేసే సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. మీ సేవలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండలం ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో రాణి, తహసీల్దార్ ఎండి ముజీబ్, మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య, మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్, ఉపాధి హామీ ప్రోగ్రాం అధికారి పద్మ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

ఘన్‌పూర్ గ్రామాన్ని సందరించిన డిపిఓ..

వర్ని : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని పలు గ్రామాలలో రెండో రోజుకు చేరాయి. మండలంలోని ఘనపూర్ గ్రామానికి డిపిఓ చరణ్ కుమార్ సందర్శించి గ్రామంలోని పంచాయతీ కార్మికులు చేపట్టిన పరిశుభ్రత, మురుగు నీరు రోడ్లపై నిలువ లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రత పనులను చేపట్టిన కార్మికుల పనికి స్పందించి కార్మికులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో మాధురిమ, పంచాయతీ సెక్రటరీ వనజ, మహిళ అధ్యక్షురాలు యాదమ్మ, మహిళా సంఘ విఓఏ ఇందూర్ అను, ఆశ వర్కర్లు చిత్ర, ఆసియా, అంగన్వాడీ టీచర్స్ సుబాబాయ్, నాగ రమణ, కారోబార్ రవి, యువజన సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రంజాన్ మండలం దూపల్లి ప్రధాన రోడ్డు ఇరుపక్కల, ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెంట్ శ్రీనివాస్, ఏపీవో రమణ, మొక్కలు నాటారు. కార్యక్రమంలో సాంకేతిక నాయకులు రాజేశ్వర్, క్షేత్ర సహాయకుడు సాయిలు, గ్రామ కార్యదర్శి సలాం, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పంచాయతీ సిబ్బంది గ్రామస్తులను సమన్వయం చేసుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి, బోధన్ మండల ప్రత్యేక అధికారి తరుణ్ కుమార్ అన్నారు. ఆయన మినార్పల్లి, భవానిపేట్ గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేసి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చేయాలని, పిచ్చి మొక్కలు తొలగించి దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీఓ మధుకర్, పంచాయతీ కార్యదర్శి రేఖ, తదితరులు ఉన్నారు.

రెంజల్ : మండలంలోని నీలా గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ సాయి ఆధ్వర్యంలో స్వచ్ఛతనం పచ్చదనంపై వ్యాసరచన పోటీల నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సిహెచ్ సాయి, ఆరోపణ రమేష్, వైద్య సిబ్బంది ఇర్ఫాన్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నీటి ట్యాంకు క్లీనింగ్..

మండలం కందకుర్తి గ్రామంలో వాటర్ ట్యాంకులను, ట్యాంకు పరిసరాలను కార్యదర్శి సతీష్ చంద్ర శుభ్రం చేయించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయించినట్లు ఆయన పేర్కొన్నారు.

కోటగిరి : మండలంలో గ్రామ గ్రామాన స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రత్యేక అధికారి పాపారావు కొత్తపల్లి ఎక్లాస్పూర్ వెళ్లే దారిలో మొక్కలు నాటారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా పరిశీలించారు. వాటర్ ట్యాంకర్లు పరిశీలించి క్లోరినేషన్ చేయించారు. కార్యక్రమంలో తాసిల్దార్ గంగాధర్, మండల విద్యాధికారి నాగనాథ్, ఎంపీడీవో మనోహర్ రెడ్డి, సెక్రటరీ స్వప్న ఉపాధి హామీ ఎపిఎం గంగారం, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు మండలాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమం పట్ల ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు మండల కేంద్రంలోని బాలుర రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ర్యాలీగా పాఠశాలకు వెళ్లి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఎమ్మెల్యే వెంటా మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మండల తహసీల్దార్ ఎండి ముజీబ్ ఎంపీడీవో రాణి, ఎంపీవో వెంకట నరసయ్య, ఏపీఓ, ఏపీఎం, ఎంఈఓ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు

నిఘా నేత్రం ధ్వంసం

- 36 సీసీ కేంద్రాల ఏర్పాటు
- ఏడు కెమెరాలు ధ్వంసం
- దొంగల పనేనా.. ఇంకెవరైనా చేశారా..

నవతెలంగాణ-నాగిరెడ్డిపెట్

మండల కేంద్రంలో పోలీసులు ఎలాంటి దొంగతనాలు జరగకూడదని ఉద్దేశంతో 36 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని మండల కేంద్రంలో 36 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటుచేసి సంవత్సరం తిరగకుండానే ఏడు సీసీ కెమెరాలు ధ్వంసం చేసిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, కాలబెట్టడం జరిగింది.

కావాల్సింది ధ్వంసం చేస్తున్నారా..

మండల కేంద్రంలో దొంగతనాలు నివారించడం తోపాటు ఏదైనా జరగకూడని సంఘటనలు జరిగిన అందులో రికార్డు అయ్యే అవకాశం ఉంది. కాబట్టి శాంతి భదతలకు విఘాతం కలగకుండా సీసీ కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేయడం జరిగింది. సీసీ కెమెరాలు ఉంటే తమ పనులు కావడం లేదని ఉద్దేశంతో గుర్తు తెలియని వ్యక్తులు సీసీ కెమెరాలు నాశనం చేయడం జరుగుతుంది. 36 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, ఏడు సీసీ కెమెరాలును ధ్వంసం చేయడం జరిగింది. ఏదైనా చేయకూడని పనులు చేసే వ్యక్తులు ఈ పనులను చేస్తున్నారా అని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనపై తగిన చర్యలు తీసుకోవాలి..

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం వల్ల ప్రజాధనం వృధా కావడంతోపాటు చట్టానికి విరుద్ధంగా చేసే పనులు యధావిధిగా యథేచ్ఛగా చేసే అవకాశం ఉంటుంది. సంబంధిత శాఖ అధికారులు సీసీ కెమెరాలు ధ్వంసం చేస్తున్న ముఠాను పట్టుకొని తగిన శిక్ష పడే విధంగా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ధ్వంసం చేసిన సిసి కెమెరాలు



సీసీ కెమెరాల మరమత్తు..

ప్రధాన కోడల వద్ద ధ్వంసం చేసిన సీసీ కెమెరాలు సోమవారం రోజు పోలీసులు మరమ్మతులు చేస్తున్నట్లు సమాచారం. మరమ్మలు చేసిన అంతరం సీసీ కెమెరాలపై సంబంధిత శాఖ అధికారులు నిగా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రంజిత్‌కుమార్‌కు త్రిమూర్తి సీడ్స్ అండ్ పస్టిసైడ్ యజమాని పడిగెల విఠల్‌రావు ఎస్సైని శాలువతో మంగళవారం సన్మానించారు. ఆయన వెంట డికొండ రామాంజనేయులు, తదితరులు, పాల్గొన్నారు.

సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వద్ద శ్రావణమాసం పునస్కరించుకొని, 'మన సంస్కృతి, మన గుడి, మన బాధ్యత' లో భాగంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఈ నెల 10నుంచి ప్రతి శనివారం ఉదయం 07:30 గంటలకు రెండు సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేస్తారని, కావున అందరూ రావాలని ఆలయ కమిటీ కోరుతున్నారు.

ఆలయాలకు బస్సు సౌకర్యం

నవతెలంగాణ-ఎడపల్లి

మండల భక్తజనులకు శుభవార్త పూర్ణిమ రోజు అరుణాచలం, గిరిప్రదక్షణ కొరకు నిజామాబాద్ టిఎస్ఆర్‌టిసి డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయల్దేరుతుందని కేస్ ఆర్టీసీ కండక్టర్ (కంట్రోలర్) రేణుకదాస్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు దర్శనీయ స్థలాలు, అరుణాచలం, గిరిప్రదక్షణ, కాణిపాకం వినాయకుడు, గోల్డెన్ టెంపుల్, జోగులాంబ, ఈ అవకాశాన్ని మండల భక్తజనం సద్వినియం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు రేణుకదాసుగౌడ్, ఆర్టీసీ బోధన్ సిబ్బంది, సెల్ నెంబర్ 7382844221 నంబర్‌ను సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు.

ఎస్సైను సన్మానించిన విలేకరులు



ఎస్సైని సన్మానించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-పిట్లం

మండల పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజుకు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువ, పూలమాలతో ఘనంగా మంగళవారం స్వాగతించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు పామయ్య (నవతెలంగాణ), క్యాషియర్ ఖలీమ్ (సియాసత్), సభ్యులు కిష్టారెడ్డి (ఆంధ్రప్రభ), హెడ్ కానిస్టేబుల్ సాయగౌడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులు, గీత కార్మికులకు న్యాయం చేస్తా

- గ్రామ కౌడిన్య సంఘం అధ్యక్షులు నటరాజ్‌గౌడ్



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

గౌడ కులస్తులు, గీత కార్మికులకు న్యాయం చేస్తానని గ్రామ కౌడిన్య సంఘం అధ్యక్షులు నటరాజ్‌గౌడ్ అన్నారు. గ్రామ గౌడ సంఘం పెద్దలు, సంఘం నాయకులు, తనపై నమ్మకానుంచి కౌరున్య గౌడ సంఘం అధ్యక్షులుగా ఆరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ సంఘం పెద్దలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా గౌడ సంఘం పెద్దల సమస్యలతో పాటు, గీత కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు రాకుండా, తన వంతు కృషి చేస్తూ వారి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతనంగా ఎదగాలన్నదే తమ లక్ష్యం అన్నారు.

నూతన కార్యవర్గం..

కౌరన్య గౌడ సంఘం అధ్యక్షులు గానటరాజ్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా రావట్ల ఎల్లా గౌడ్, శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా దయానందగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కందునూరి, సలహాదారులుగా వెంకట్ స్వామిగౌడ్, పెద్ద రాజగౌడ్, గౌడ సంఘం పెద్దలు, యువకులు, ఉన్నారు.

బైల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదు

- నిజామాబాద్-3 సభ్యులందరికీ ఎక్సైజ్ శాఖ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- గౌడ యువజన సంఘం సభ్యులు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

భవాని గీత పారిశ్రామిక సహకార సంఘం-3 సహకార సంఘాల బైల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని, భవాని గీత సారిశ్రామిక సహకార సంఘం నిజామాబాదు -3 సభ్యులందరికీ ఎక్సైజ్ శాఖ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని గౌడ యువజన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు కలిసి విన్నవించారు.

ఈ సందర్భంగా గౌడ యువజన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..భవాని గీత పారిశ్రామిక సహకార సంఘం లి. నిజామాబాదు - 3 సహకార సంఘాల బైలా నిబంధనలకు విరుద్ధం గా స్థానికులు కానివారికి, ఇదివరకే వారి గ్రామ సంఘంలో సభ్యులైన వారికి, టాపింగ్ టెస్టులో పాల్గొనని వారికి, కల్లు గీతరాని బంధువులకు, దుబాయ్ లో ఉన్నవారికి, ఉద్యోగం చేసుకునే వారికి సభ్యత్వం ఇచ్చారన్నారు. వీరి సభ్యత్వాన్ని రద్దుచేసి స్థానికంగాఉంటున్న నిజమైన కార్మికులను గుర్తించి సంఘంలో సభ్యత్వం కల్పించాలన్నారు. 23-11-2020 డిసిఒ సమక్షంలో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ స్థానికంగా నివాసం ఉంటున్న నిజమైన గీత కార్మికులను ట్యాపింగ్ టెస్ట్ నిర్వహించి కొత్త సభ్యులుగా తీసుకోవాలని తీర్మానం చేశారన్నారు. దానిని ఇప్పటి వరకూ అమలు చేయడం లేదన్నారు. కావున వెంటనే నూతన గీత కార్మికులను తీసుకునే విధంగా ఆదేశించాలని కోరుతూ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు విన్నవించారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం



చికిత్స పొంతున్న ఉద్యోగి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాలిగా విధులు నిర్వహిస్తున్న మంత్రి చిన్న సాయిలు అనే వ్యక్తి సోమవారం రాత్రి ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అతని సోదరుడు తెలిపిన వివరాల ప్రకారం.. గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానంలో మాలిగా విధులు నిర్వహిస్తున్నారని, కాగా ఇటీవల మాలి పోస్టులో పర్మినెంట్ ఉద్యోగి బదిలీపై రావడంతో సాయిలును ఉద్యోగం నుంచి తొలగించారన్నారు. 12 ఏళ్లుగా ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేసిన ఉద్యోగం తొలగిపోవడంతో కలత చెంది ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. చాలా ఏళ్లుగా అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానంలో పని చేసే ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేస్తుందని పెట్టుకున్నా ఎన్నో ఆశలు ఆవిరి కావడంతో రోడ్డున పడి ఆత్మహత్యయత్నానికి దారి తీసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపెట్

మండల కేంద్రం లో ప్రధాన రదారిపై ఏబీవీపీ నాయకులు ధర్నా రాస్తారోకో మంగళవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులను సక్రమంగా నిర్వహించాలని, కళాశాలలో బోధన ఉపాధ్యాయులను నియమించాలని వారు పేర్కొన్నారు.

నూతన తహసీల్దార్, ఎస్సైలకు సన్మానం



సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలానికి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సువర్ణ, ఎస్సై నరేష్‌లను కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు శాలువాలతో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్సై మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరం కలిసి మండల అభివృద్ధికి తోడ్పడాలని, శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల మల్లేష్, కుసంగి రాజా నర్సు, బిజెపి నాయకులు నరేష్, కాంగ్రెస్ నాయకులు తూర్పు రాజు, కిషన్ యాదవ్, శీల సాగర్, రఫిక్, రత్నాకర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మోర్తాడ్


రేషన్ బియ్యం పట్టుకున్న అధికారులు

మండల కేంద్రంలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచాలన్న సమాచారం మేరకు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఏఎస్ఓ శ్రీధర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పలు ప్రాంతాలలో రేషన్ బియ్యం కొనుగోలు చేసి పలువురు అక్రమంగా నిలువలు ఉంచారని తమకు సమాచారం అందడంతో తమ సిబ్బందితో దాడి నిర్వహించామన్నారు. గ్రామంలోని ఒక గోదాంలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నామని తెలిపారు. బియ్యాన్ని ఎఫ్సీఐ గోదాంకు తరలించినట్లు తెలిపారు. నిల్వచేసిన గోదాం యజమానిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

- సొంతఖర్చులతో బాగుచేయించిన ఆర్మూర్ చిన్న బాలరాజ్

నవతెలంగాణ-ధర్పల్లి



మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రోడ్డును మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తన సొంత ఖర్చులతో బాగుచేయించారు. వర్షాలకు గుంతల మయమైన రహదారితో గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆయన స్పందించి బాగుచేయించారు. దగ్గర ఉంది మరీ రోడ్డు బాగుచేయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, నాయకులు చెలిమెల నర్సయ్య, చెలిమెల శ్రీనివాస్, అబ్దుల్ హమీద్, గోపి చంద్, రమణ తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇవ్వాలి

- అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియం అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. చెక్కుల జారీలో జాప్యం జరుగుతుందని, మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదని అన్నారు. అప్లై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం సౌత్, నార్త్ జోన్లకు చెందిన 388 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించారు. కార్యక్రమంలో నగర మేయర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట

నవతెలంగాణ-మోపాల్


అవగాహన కల్పిస్తున్న అధికారులు

మండలంలోని న్యాలకల్ గ్రామ శివారులో విద్యుత్ అధికారులు మంగళవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ ఉత్తమ్ జాడే మాట్లాడుతూ.. రైతులు తమ మోటర్లకు 3 కెవిఏఆర్ రేటింగ్‌గల కెపాసిటర్లను పెట్టుకోవాలని సూచించారు. దాని మూలన మోటార్లు కాలిపోకుండ వాటికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ మీద భారం పడకుండా ఉంటుందని తెలిపారు. ఓల్టేజ్ ప్రొఫైల్ మెరుగవుతుందని అన్నారు. నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలుంటే పరిష్కరించడానికి ఎళ్లవేలలా విద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని అన్నారు. గృహజ్యోతికి సంబంధించిన వినియోగం నెలకు 200 యూనిట్ల లోపు ఉన్న వినియోగదారులకు రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకొని బిలుల్లు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ బాబా శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది, లైన్ ఇన్‌స్పెక్టర్ జగన్ మోహన్ చారి, లైన్మెన్లు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నవతెలంగాణ- ఆర్మూర్


విరాళం అందజేస్తున్న పలువురు

పట్టణంలో సిపిఐఎం ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలో వాయనాడు జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకి వరదల్లో కొట్టుకుపోయిన బాధితుల సహాయార్థం మంగళవారం విరాళాల సేకరించారు. సిపిఐఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కూతాడి ఎల్లయ్య మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయనాడు జిల్లాలో కురిసిన వర్షానికి కొండ చర్యలు విరిగిపోయి దాదాపు 400 మందికి పైగా చనిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రజలను ఆదుకోవటానికి సిపిఐఎం ఆర్మూర్ కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించామన్నారు. ఆర్మూర్ పట్టణంలో షాప్ టు షాప్ తిరుగుతూ 8621 వసూలు చేసి బాధితులకు పంపించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో మానవతా దృక్పథంతో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు తమ వంతు సహకారంగా అందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ మెంబర్ బి.రవి, ఓంకార్ పోశెట్టి, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-ఆర్మూర్

కాళీ స్థలాలకు ఇంటినెంబర్లు కేటాయించి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ గేటు ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ అధికారి శేఖర్‌కు పిర్యాదు చేశారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకపక్క పేదవాళ్లకు డబుల్ ఆశలు చూపి 10శాత అసైన్‌మెంట్ భూములను యాదేచ్ఛగా కబ్జాలు చేస్తుంటే వాటిని రక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు కొందరు కబ్జా దారులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. ఖాళీ స్థలాలకు ఇంటినెంబర్లు కేటాయించి అధికార దుర్వినియోగంకు పాల్పడితే ఇప్పటికీ ఆ అధికారులపై మున్సిపల్ కమిషనర్ గాని పై అధికారులు గాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. తప్పు చేసింది ఎంతవరైనా చర్యలు తీసుకోవాలని లేకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో నర్సయ్య, నవాబ్, శ్రీకాంత్, పేరోజ్, నరేష్, శ్రీను, మంగ, రమేష్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- ప్రత్యేక అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని రామడుగు, కేసారం, మైలారం, చల్లగర్గ, దుబ్బాక, రేకులపల్లి, ఎస్సి తండా, దమ్మన్నపేట గ్రామాల్లోని అమ్మ పాఠశాలల్లో జరుగుతున్నా అభివృద్ధి పనులను మంగళవారం మండల ప్రత్యేక అధికారి పరిశీలించారు. అనంతరం తాగు నీటి ట్యాంకులను, పరిశుధ్య పనులను పరిశీలించారు. మొక్కల నాటే ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుధ్యంపై, తాగు నీటి పై దృష్టి సాధించాలని. నీరు కలుషితం కాకుండా, పైపులు లీకేజి లేకుండా చూడాలని ఆదేశించారు. అయన వెంట ఎంపిడిఓ బాలకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

తాగునీటి పైప్‌లైన్ లీకేజీ

- పరిశీలించిన నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరానికి తాగునీటిని సరఫరా చేసే అలీసాగర్ లిఫ్ట్ పైప్ లైన్ లీకేజీ ఏర్పడింది. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ మకరందు పైప్ లైన్‌ను పరిశీలించారు. పైప్లైన్ పనులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అయితే లిఫ్ట్‌లో నీళ్ల ఉన్నాయని, ఖాళీ కాగానే మరమ్మతులు చేపడతామని అధికారులు ఆయనకు వివరించారు. బుధవారం వరకు పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మకరంద్ మాట్లాడుతూ..పైప్‌లైన్ మరమ్మతులు పూర్తయ్యేవరకు నగరవాసులకు ఇబ్బందులు కలుగకుండా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు మొత్తం 17 ట్యాంకర్ల ద్వారా నీటిని పంపిస్తున్నామని వివరించారు. ఇంకా ఎవరికైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే మున్సిపల్ సిబ్బందిని సంప్రదిస్తే ట్యాంకర్ల ద్వారా పంపుతామని చెప్పారు. పైప్ లైన్ పనులు బుధవారం పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. గురువారం నుంచి యథావిధిగా తాగునీటి సరఫరా కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ మకరంద్ తెలిపారు.

తెలంగాణ కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొ.జయశంకర్

- తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘననివాళ్లు

నవతెలంగాణ-విలేకరులు

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం అధికారులు, నాయకులు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తన జీవిత కాలం తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన మహనీయులు ఆచార్య జయ శంకర్ సర్ అని, ఆయన సేవలు మరువలేనివని పేర్కొంటూ ఘన నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ జయ శంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు.

నిజామాబాద్‌సిటీ: ప్రొపెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కంఠేశ్వర్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ఆయన పనిచేశారని అన్నారు. ప్రతేక తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం తన జీవితాన్నే త్యాగం చేశారని తెలిపారు. యూనివర్సిటీ వేదికగా తన రాసిన పుస్తకాల ద్వారా, మాటల ద్వారా విద్యార్థులను చైతన్యం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ వస్తే మన నీళ్ల, నిధులు, నియామకాలు మనకు దక్కుతాయని, పరాయి వాని పాలనలో మనం బానిసలాగా బతుకడేందని విద్యార్థులను చైతన్యం చేస్తూ రాబోయే ప్రతేక తెలంగాణ రాష్ట్రాన్ని చూడాలనే ఒకే కోరిక వారికీ ఉండేదని అన్నారు. కానీ వారు తెలంగాణ రాష్ట్ర అవతరణకు ముందే మరణించారని తెలిపారు. జయశంకర్ సార్ మన మధ్య లేకపోయినా యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బాల్కొండ: తన జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహబూబ్ నగర్ నుండి అదిలాబాద్ వరకు బస్సుల్లో ప్రయాణిస్తూ ఉన్న వారికి రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం కృషి చేశారని ఆయన్ను స్మరించుకున్నారు. ఆయన చూపిన బాటలోనే కేసిఆర్ రాష్ట్రాన్ని సాధించారని, జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా 10ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా నిలిపి సుభిక్షమైనపాలన అందించారని గుర్తు చేశారు.

ధర్పల్లి: మండలంలోని రేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంకం నరేష్ తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ కు నివాళు అర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి వేడుకల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సాయ గౌడ్ పాల్గొని విద్యార్థులతో కలిసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ కి ఘనంగా నివాళులర్పించిన మండలాధికారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్, సూపర్డెంట్ ప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలోని మంచిప్ప గ్రామంలో గల జ్ఞానోదయ హై స్కూల్ ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులు అర్పించి జయంతి ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దేవ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా ప్రత్యేక అధికారి స్రవంతి హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, కార్యాలయలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీల నాయకులు సైతం జయశంకర్‌సార్‌కు నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్, ఎంపీవో యం.డి.గౌస్ మోహిమోద్దీన్, తహశీల్దార్ పి.శ్రీకాంత్, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

కంఠేశ్వర్: జయశంకర్ సార్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన గొప్ప మహనీయుడు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజిత్ ఠాకూర్, జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు అన్నారు. నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో గల ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహా నికి బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ పోతన్కర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

డిచ్‌పల్లి: తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షను ప్రపంచానికి తెలియజేసిన మహానుభావుడు ఆచార్య జయశంకర్ సార్ అని, తెలంగాణ ఆత్మ గౌరవ పోరాట చరిత్ర జయశంకర్ సార్ జీవిత చరిత్రని పేర్కొన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ ఆరతి అధ్యక్షత వహించారు. ఆచార్య కే రవీందర్ రెడ్డి, తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ తెలంగాణ సమాజం మేల్కొనే విధంగా తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతాన్ని అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆచార్య అరుణ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సత్యనారాయణ రెడ్డి, సూపరింటెంట్ ఉమారాణి, డాక్టర్ అడికే నాగరాజ్, డాక్టర్ పాత నాగరాజ్, డాక్టర్ ఖురేషి, డాక్టర్ గుల్ హి రాన, డాక్టర్ జమీల్ అహ్మద్, డాక్టర్ రమణాచారి డాక్టర్ లక్షణ చక్రవర్తి, అకాడమిక్ కన్సల్టెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్: నిజామాబాద్ కమిషనరేటు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అదనపు పోలీస్ కమీషనర్ (ఎ.అర్) శంకర్ నాయక్, అదనపు డిసిపి (అడ్మిన్) బి.కోటేశ్వరరావు, ఎ.ఓ. శ్రీనివాస్ ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్, బషీర్, రిజర్వు ఇన్ పెక్టర్స్, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సిసిఆర్‌బి సిబ్బంది. సిఎస్.బి సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది. సెంట్రల్ కాంప్లైంటు సెల్ సిబ్బంది హాజరయ్యారు.

కంఠేశ్వర్: పురస్కరించుకొని టీఎన్జీవోఎస్ పక్షాన నగరంలో కంటేశ్వర్‌లో గల తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహ అధ్యక్షులు చిట్టి నారాయణరెడ్డి, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, మచ్చుకురి సతీష్, జిల్లా బాధ్యులు, గంగా కిషన్, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రేమ్ లాల్ ఆధ్వర్యంలో వినాయక్‌నగర్‌లోని సామాజిక రచయితల సంఘంలోని కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

డిచ్‌పల్లి: ఇందల్ వాయి మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనంతరావు ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎం పి ఓ రాజ్ కాంత్ రావు, సినియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, ఎపిఓ ఒడ్డం పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలోని శాంభవి హై స్కూలులో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, ప్రిన్సిపాల్ బొట్ల ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ బొట్ల మంజుల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంతకర్త

కంఠేశ్వర్: నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జయశంకర్ చిత్రపటానికి సూపర్డెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, ఆసుపత్రి సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధన కోసం తొలుతడుగులేసి, తన జీవిత చరమాంకము వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ మలిదశలో ఉద్యమంలో ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలిచిన ఆదర్శమూర్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ప్రతిమారాజ్ అన్నారు. కార్యక్రమంలో డా. వివి రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.బాలరాజ్, వైద్య విభాగాధిపతులు డా.కర్మన్, పద్మ, సాయిలు ఆఫీసు సూపరింటెండెంట్, చంద్రకళ, నర్సింగ్ గ్రేడ్ ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఇందల్ వాయి, డిచ్ పల్లి మండల కేంద్రలలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీలు, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

నిజామాబాద్ సిటీ: తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా నిజామాబాద్ లోని కంఠేశ్వర్ చౌరస్తా వద్ద జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి ఘన నివాళి అర్పించారు.

సిరికొండ: మండల కేంద్రం తెలంగాణ చౌరస్తాలో జయశంకర్ చిత్రపటానికి నిజామాబాద్ రూరల్ నియోజక వర్గం జాగృతి నాయకులు మల్లెల సాయి చరణ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి, ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్ (గుమ్మడి విఠల్ రావు) ప్రథమ వర్ధంతిని సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా జయశంకర్, గద్దర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నిజామాబాద్ రూరల్ : తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బీఈడీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్, డాక్టర్ ఆర్. కరుణాకర్, సువర్చల, పోలపల్లి శ్రీకాంత్, డాక్టర్ ఎస్ రవీందర్, హరిత, నరసింహారెడ్డి, నుజ్రత్, ప్రసాద్, శోభ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


బాల్కొండ: నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు


కంఠేశ్వర్ :నివాళ్లు అర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు


నిజామాబాద్ రూరల్: బీఈడీ కళాశాలలో..

తపాలా శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- తపాలా శాఖ అధికారి శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-ముప్కాల్


మాట్లాడుతున్న అధికారి శ్రవణ్ కుమార్

వేంపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో మంగళవారం పోస్టల్ స్కీంలపై స్థానిక గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ తపాలా శాఖ ఏఎస్పీ శ్రవణ్ కుమార్ మాటాడారు. సేవింగ్ బ్యాంక్ అకౌంట్ 10 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కేవలం రూ.500 రూపాయలతో ఖాతా ప్రారంభించవచ్చన్నారు. ఏటీఎం, చెక్ బుక్, ఆర్టీజిఎస్, నెఫ్ట్ ఈ పాస్‌బుక్ సౌకర్యం ఉంటుందన్నారు. ఉచిత ఎస్ఎంఎస్ సౌకర్యం కూడా ఉందని గుర్తుచేశారు. రికరింగ్ డిపాజిట్లు, చిన్న పొదుపు, పెద్ద రాబడికి దారి తీస్తుందన్నారు. పోస్టాఫీస్‌లో ప్రతినెల ఆర్డీలో జమ చేయడం ద్వారా కేవలం 5 సంవత్సరాల కాలంలో పెద్ద మొత్తంలో నగదు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సుకన్య సమృద్ధి యోజన 10 సంవత్సరాల లోపు ఆడపిల్లల పెద్ద చదువుల కోసం, ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పెళ్లి చేయడం కోసం ఎస్-ఎస్ఏ అకౌంట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. తపాలా జీవిత బీమా పొదుపుతో పాటు జీవిత బీమా అందిస్తున్న పోస్టల్ శాఖ దేశంలో అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల కన్నా తక్కువ ప్రీమియంతో అధిక బోనస్ అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీస్ దశరథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైవ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి రాజ్యలక్ష్మి, సమన్వయకర్త జింధం నరహరి, గ్రామ బీపీఎం సరికెల సాగర్, సుష్మ, భవాని, గంగాముత్యం, యేశాల శ్రీనివాస్, సూరజ్, గంగా కిషన్, సతీష్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

8న వీధి కుక్కల సర్వే నిర్వహించాలి

- పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ ఇప్పించాలి
- మండల పశువైద్యాధికారి శిరీష

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


మాట్లాడుతున్న పశువైద్యాధికారి శిరీష

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈనెల 8న ప్రతి గ్రామంలో వీధి కుక్కల సర్వే నిర్వహించాలని వెటర్నరీ డాక్టర్ శిరీష మంగళవారం అన్నారు. వీధి కుక్కల నివారణకు తగు సూచనలు ఇచ్చారు. మండలంలోని అర్గుల్, సికింద్రా పూర్ మాదాపూర్, పడకల్ తండా, పడకల్ తదితర గ్రామాల్లో గ్రామస్థాయి అధికారులకు కుక్కల బెడద గురించి అవగాహన కల్పించారు. ఈనెల 8న అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బందితో వీధి కుక్కల సర్వే నిర్వహించాలని కోరారు. కుక్కలను చూసి భయపడి పరిగెత్తకుండా నెమ్మదిగా నడిచి వెళ్లాలని అన్నారు. మనుషులకు కుక్కలు కరిస్తే 24 గంటల లోపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా వేయించుకోవాలని సూచించారు, వైద్యుల సూచన మేరకు టీకాలను ఇప్పించుకోవాలన్నారు. పశువులకు కుక్కలు కరిస్తే 24 గంటల లోపు టీకాలు ఇప్పించాలని తెలిపారు. టీకా ఇచ్చిన మూడు రోజులకు ఒక టిక , ఏడవ రోజుకు ఒక టిక , 14 రోజుకు ఒక టీకా ఇప్పించాలని తెలియజేశారు. ప్రతి గ్రామంలో పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ స్పెషల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ, వివో అధ్యక్షులు, అంగన్వాడీ టీచర్స్, సీఏలు, ఎస్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం 2001-02 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న అన్ని తరగతులకు చెందిన 99 మంది విద్యార్థులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు. ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నంది పేట్


పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పుట్టుక నీది చావు నీది బతుకంతా తెలంగాణది.. ఆజన్మ బ్రహ్మచారిగా తన జీవితమంతా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన కారకులు జయశంకర్ అన్నారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అని విద్యార్థి నాయకుడిగా నినాదం చేతపట్టి ప్రొఫెసర్ గా తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా ఎదిగి రాష్ట్ర సాధనలో ప్రముఖుడిగా నిలిచాడని తెలిపారు. అనంతరం వెల్మల్, ఆంధ్రనాగర్ , ఐలాపూర్ , గాదేపల్లి గ్రామాలలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, జెడ్పీటిసి ఎర్రం యమునా ముత్యం, జిల్లా మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ వెల్మల్ రాజన్న, వైస్ ఎంపిపి దేవేందర్, రాము, సురేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఆర్ టియు ఇందల్ వాయి మండల శాఖ ఎన్నిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పిఆర్‌టీయూటిజి ఇందల్ వాయి మండల శాఖను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా పి. భార్గవ, ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కె విజయరాం, మహిళ ఉపాధ్యాయురాలు సిహెచ్. శ్యామల శ్రీ,కార్యదర్శి వై. వంశీ కృష్ణ, మహిళా కార్యదర్శిగా ఎస్. స్రవంతి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఈ భార్గవ, పి.శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న అధ్యాపకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

రుణమాఫీ కానీ రైతులకు న్యాయం చేయాలి

● ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం రైతులకు లక్షన్నర వరకు చేసిన రుణమాఫీ పథకంలో రుణమాఫీ కానీ రైతులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ.. ఎస్ఎస్ఎఫ్ కార్మిక సంఘ అధ్యక్షులు రవిశంకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ పటేల్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్‌కు వినతిపత్రం మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేల మంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా రైతులు అటు వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ, ఇటు బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారన్నారు. రుణమాఫీ కాని రైతులకు జిల్లా కలెక్టర్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారని, ఆ నెంబర్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా కలవడం లేదన్నారు. సంబంధిత అధికారులు రుణమాఫీ కాని రైతులకు కాలయాపన చేయకుండా రైతులందరికీ తక్షణమే రుణమాఫీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉదయం, సాయంత్రం బస్సులను నడిపించాలని వినతి

నవతెలంగాణ-రెంజల్


వినతి పత్రాన్ని అందజేస్తున్న పలువురు

మండలంలోని బాగేపల్లి గ్రామానికి ఉదయం సాయంత్రం వేళలు బస్సులో నడిపించాలని కోరుతూ టీఎస్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు బాగుపల్లి గ్రామస్తులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ ప్రజలకు, ఉదయం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు తీవ్ర అవస్థలు ఎదుర్కోవడం వల్ల ఆర్టీసీ అధికారులు తమ గ్రామానికి రెండు పూటలా బస్సులు నడిపించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పాముల సాయిలు, గ్రామ అధ్యక్షులు ఆటో సాయిలు, ఆలయ కమిటీ సభ్యులు సాయాగౌడ్, సిహెచ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకొని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూలమాలవేసి ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకూ పోరాడిన వ్యక్తి అన్నారు. 1934లో అక్కంపేటలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారంటే కేవలం జయశంకర్ సార్ పుణ్యమే కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే 2012 మరణించారన్నారు. సిద్ధాంతం, ప్రచారం, ఉద్యమం అనే ముడు అంశాల ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్య పరిచి ఉద్యమంను ఉద్రిక్తం చేశారన్నారు. కార్యక్రమంలో మసూద్ హైమద్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి చందర్ నాయక్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీడీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని జిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ కాలనీలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయికృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీడీఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చౌకి ప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఆత్మగౌరవ ప్రదాత, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను బీడీఎస్ఎఫ్ కొనసాగిస్తుందని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్‌కు తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని, అలాగే ఆయన విగ్రహాన్ని ట్యాంకుబండ్‌పై పెట్టాలని, జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలకు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.


దోమకొండ: చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు


సదాశివనగర్‌లో...

మద్నూర్ : తెలంగాణ సిద్ధార్థకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మేజర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. మండల ఎంపీడీవో రాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్‌కుమార్, పంచాయితీ సిబ్బంది, వడ్రంగి సమాజం పెద్దలు, యువకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేని వని గుర్తు చేశారు. ఈ జయంతి వేడుకల్లో వడ్రంగి పెద్దలు, పాంచాల్ గోపి, యువకులు, పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఎంపీడీవో చాంబర్లో అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు నివాళులర్పించారు.

వర్ని(చందూర్): ఉమ్మడి వర్ని మండలాల్లో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలను విశ్వ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. అయన చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అరిపించారు.

దోమకొండ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకొని తహసీల్దార్ సంజయ్‌రావు, ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ మహేందర్, జూనియర్ అసిస్టెంట్‌లు శ్రీనివాస్, గణేష్, రాజయ్య రజనీకాంత్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్, మార్కెట్ కమిటీ, గ్రామపంచాయతీ, పోలీస్ స్టేషన్, కార్యాలయాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కమలాకర్, ఎస్సై రాజు, మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీకాంత్, పంచాయతీ సెక్రటరీ యాదగిరి, ఆయా శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండల కేంద్రంలో విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వడ్ల లక్ష్మీరాజం, గాయత్రి ప్రసాద్, వడ్ల స్వామి, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : పట్టణ కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ఓంకార్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట : మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాధికారి రాజు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రెంజల్ : మండల పరిషత్ కార్యాలయం, దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, నీళ్ల జిల్లా పరిషత్ పాఠశాల, నీల గ్రామపంచాయతీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

సదాశివనగర్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ప్రభుత్వ కొలువు సాధించిన రేవతి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట గ్రామానికి చెందిన రేవతి పంచాయతీరాజ్ శాఖ ఏఈఈ ప్రభుత్వ కొలువును సాధించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచి చదువులో చురుకుగా చదివి వీరన్న గుట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి అనంతరంపై చదువులు చదువుతూ గ్రూపుకు ప్రిపేర్ అయిన ఆమెకు పంచాయతీరాజ్ ఏఈఈ రావడం గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. తనతల్లి కష్టపడి తనను చదివించడంతో ఇష్టంతో చదివి ప్రభుత్వ కొలువును సాధించానని ఆమె పేర్కొన్నారు. ఈ ఉద్యోగం రావడానికి తన తల్లితో పాటు, తన భర్త ప్రోత్సహం ఉందని ఆమె తెలిపారు.

వర్గీకరణ వ్యతిరేక ధర్నా

● ఉమ్మడి మండలాల మాల మహానాడు పిలుపు

నవతెలంగాణ-పోతంగల్

అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు 11 గంటలకు వర్గీకరణ వ్యతిరేక ధర్నా కార్యక్రమం చేపట్టనునట్టు కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాల మాల మహానాడు అధ్యక్షులు మీర్జాపురం చిన్న సాయలు ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల మాల సహోదరులు అందరు హాజరై, నిరసనను ప్రభుత్వానికి తెలియజేయాలని పేర్కొన్నారు.

గోకుల్ తాండలో వైద్య శిబిరం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని గోకుల్ తండాలో రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సురేష్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించామని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మద్నూర్

ఉమ్మడి మండలంలోని డోంగ్లి మండలాల పరిధిలో వివిధ గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురై ఆస్పత్రిలో చికిత్సల నిమిత్తం ఖర్చు చేసిన డబ్బులను రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే తమ క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు మంగళవారం అందజేశారు.

మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే

● జిల్లా శిశుసంక్షేమ అధికారిని రసూల్ బి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే శిశువుకి పట్టాలని జిల్లా శిశు సంక్షేమ అధికారిని రసూల్ బి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జి ఫంక్షన్ హాల్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రసూల్ బి మాట్లాడుతూ.. వేసవి కాలంలో తల్లిపాలలో శిశువుకు కావలసినంత నీరు, పుష్టి కలిగించే పదార్థాలు ఉంటాయని, అందువల్ల తల్లి శిశువుకు విడిగా నీరు తాగించ వలసిన అవసరం లేదన్నారు. సమావేశంలో జిల్లా అధికారి ఆఫీసర్ యోహాన్, ఎంపీడీవో ఆకుల రాజేందర్, సిడిపిఓ స్వర్ణలత, ఆరోగ్య పర్యవేక్షకురాలు దేవాపాల, మాత శిశుసంరక్షణ, ఆరోగ్య పర్యవేక్షకులు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

సదాశివనగర్ : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని కల్వరాల్ గ్రామంలో అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ అస్మా మాట్లాడుతూ.. 9నెలల గర్భవతులకు, బాలింతలకు, రెండు సంవత్సరాలలోపు పిల్లల తల్లులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు, ఎంపిఓ సురేందర్‌రెడ్డి, సిహెచ్ఓ నాగరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మేరి మిట్టి మేరా దేశ్

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్నా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్గా మేరీ మిట్టి.. మేరా దేశ్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వాళ్లమని తెలిపారు. ఆగష్టు 15న దిల్లీలోని ఎర్రకోట వద్ద నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలను వీక్షించేందుకు మాకు పిలుపు వచ్చిందన్నారు. గ్రామీణ విద్యార్థులైన మాకు ఈ అరుదైన అవకాశం దక్కటం ఎంతో ఆనందాన్ని ఇస్తోందని తెలిపరు. మాకు ఈ అవకాశం రావడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.శోభారాణి, అధ్యాపక బృందానికి మా కృతజ్ఞతలు తెలిపారు.

ఫిల్టర్ బెడ్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

● జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్


ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

ఫిల్టర్ బెడ్ చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఉదయం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయన తాగు నీరు, వర్షపు నీటి సంరక్షణ విషయమై పర్యవేక్షించినారు. ఎంబిఆర్ ఫిల్టర్ బెడ్ వద్ద ఫిల్టర్ బెడ్‌ను శుభ్రం చేసి, చుట్టూ ప్రక్కల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయలని సిబ్బందిని ఆదేశించారు. పెద్ద చెరువు వద్ద బండ్ ప్లాంటేషన్‌లో భాగంగా ఈత మొక్కలు నాటారు. చెరువు కట్టపై ఇరువైపుల ఉన్న ముళ్ల కంచెలు, పిచ్చి మొక్కలు తొలగించుమని సిబ్బందిని ఆదేశించినారు. కార్యక్రమములో మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ, వైస్ చైర్పర్సన్ ఉరుదొండ్ల వనిత రవి, జిల్లా ఫారెస్ట్ అధికారి నికిత, మున్సిపల్ కమిషనర్ కె.సుజాత, ఎక్సైజ్ డిపార్టుమెంటు అధికార్లు, ప్రత్యేక అధికారులు, మునిసిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజలు, పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు 4వేల జీవనభృతి హామీ నేరవేర్చాలి

● బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీడీ కార్మికులకు రూ.4 వేల జీవనభృతిని ఇస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న ఇంతవరకు జీవనభృతి అమలు చేయకపోవడం విచారకరమని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న అన్నారు. మంగళవారం బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇందల్‌వాయి ఆర్టీసీ బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ, ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ శైలజాకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. బీడీ పరిశ్రమలో సుమారు 7 లక్షల మంది పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గతంలో నెలకు 26 రోజుల పని దొరికేదని ఇప్పుడు పరిస్థితులలో నెలకు 8 నుంచి 12 రోజులు పని మాత్రమే దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ యూనియన్ జిల్లా కోశాధికారి కిషన్, ఏఐపిఎం కేఎస్ జిల్లా అధ్యక్షులు సాయ గౌడ్, జిల్లా నాయకులు మురళి, మోహన్, కార్మికుల సుజాత, లావణ్య, అమూల్య, సుజాత, లలిత, లక్ష్మి, సరోజ, నందిని, రజిత, ఇతరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికకు బెంచిల వితరణ

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మండలి ప్రశాంత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబీకులు హిందూ స్మశాన వాటికకు 2 బెంచీలు మంగళవారం వితరణ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మండలి విమలమ్మ, మండలి నాగభూషణం, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారు.. జర ఇటువైపు కన్నెత్తి చూడరా..

● నాగన్‌పల్లి రోడ్డు దుస్తితిపై ప్రయాణికుల వేడుకోలు

నవతెలంగాణ-బోధన్

నాగన్‌పల్లి గ్రామం సమీపంలో బ్రిడ్జి వద్ద నుంచి గ్రామం బస్టాండ్ వరకు అంతరాష్ట్ర రహదారి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. కార్లు, బస్సులు, ఆటోలు వెళ్లే క్రమంలో గుంతలతో ప్రయాణికులు ఒకరిపై ఒకరు పడుతున్నారు. ఇక ద్విచక్ర వాహనదారుల పరిస్థితి మరీ ఘోరం.. ఉద్యోగులు, ప్రజలు ఈ రహదారి వెంట వెళ్లినపడు పక్కన నుంచి వెళ్లే వాహనాలతో బురదనీరు మీదపడి ఇబ్బందులు పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గుంతలమయం అయిన రహదారి వలన ద్విచక్ర వాహనాలు పాడవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వేస్తున్న బైపాస్ రహదారి పూర్తికాక, గుంతల రోడ్డు మరమ్మతులు కాక ప్రయాణికులు సతమతమవుతున్నారు. కనీసం అధికారులు స్పందించి ఈ రహదారికి మరమ్మతులు కూడా చేపట్టడం లేదు. దాంతో ఈ వర్షాకాలంలో గుంతలలో నీరు నిలిచి ఎలా ప్రయాణించాలో తెలవడం లేదు. కావున ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తక్షణమే స్పందించి గుంతలమయమైన నాగన్‌పల్లి రహదారిని గుంతలుపూడ్చి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.


పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారిన రహదారి

8న ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం ముందు ధర్నా

● సిపిఐ(ఎం)మండల కార్యదర్శి జంగం గంగాధర్

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయం ముందు కార్యాలయం ముందు ఈనెల 8న ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మండల సీపీఐ (ఎం) కార్యదర్శి జంగం గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 17 గ్రామపంచాయతీలలో పనిచేసిన పారిశుధ్య కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ట్రాక్టర్ డ్రైవర్, బిల్ కాలెక్టర్లు, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది తప్పకుండా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం ఎంపీఓ శాస్త్రికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, తదితరులు ఉన్నారు.

ఎస్‌బిఐ సర్వీస్ పాయింట్‌లో దోపిడి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలో ఉన్న ఎస్బిఐ సర్వీస్ పాయింట్‌లలో బ్యాంకు ఖాతా తీయడానికి 100 రూపాయలు చెల్లిస్తేనే ఖాతాను తీస్తున్నారని లేదంటే సర్వర్ పని చేయడం లేదని వినియోగదారులను సర్వీస్ పాయింట్ చుట్టూ తిప్పుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్యాంక్ అధికారులు స్పందించి సర్వీస్ పాయింట్లలో తనిఖీలు చేసి ఉచితంగా అందించాల్సిన బ్యాంక్ ఖాతాలకు డబ్బులు వసూలు చేస్తున్న సర్వీస్ పాయింట్లపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుకుంటున్నారు.

పిఆర్‌టియు నూతన కార్యవర్గం

నవతెలంగాణ-పిట్లం

మండల పిఆర్‌టియు నూతన కార్యవర్గంను జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా నియమించారు. మండల పిఆర్టియు అధ్యక్షులుగా బన్సీలాల్, ప్రధాన కార్యదర్శిగా సి.నారాయణ, మండల అసోసియేట్ అధ్యక్షులుగా సంగమేశ్వర్, మండల మహిళా అధ్యక్షులుగా అరుణ, మండల కార్యదర్శిగా ఏ.నారాయణ, మహిళా కార్యదర్శిగా జ్యోతిలను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

పిఆర్‌టియు టిజి మండల అధ్యక్షులుగా రవీందర్ శర్మ

నవతెలంగాణ-లింగంపేట్

మండలం టిఆర్టియు టీజీ మండల అధ్యక్షులుగా రవీందర్ శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం పిఆర్‌టియు టిజి యూనియన్ మండల స్థాయి సర్వసభ్య సమావేశం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. అనంతరం మండల శాఖకు చెందిన ఉపాధ్యాయులు అందరూ కలిసి మండల స్థాయి కార్యవర్గని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా సెక్ పిఆర్‌టియు టిజి, మండల అధ్యక్షునిగా. రవీంద్ర శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి అసోసియేట్ అధ్యక్షుడిగా పారు. ఉపాధ్యక్షులుగా సరస్వతి, సెక్రటరీగా దామోదర్ రావు, మహిళా సెక్రటరీగా పద్మా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని సజనపల్లి ఉచ్చతర పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగ మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి అంశం అన్నారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు దామోదర్ మాట్లాడుతూ.. 9 సంవత్సరాలుగా పాఠశాల, పిల్లలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కన్నీరు పెట్టుకున్నారు. ఉపాధ్యాయినులు పద్మ, కవిత, బన్సీ, ఉపాధ్యాయులు సత్యనా రాయణ, రవి, ప్రతిమ, మాజీ సర్పంచ్ పోచయ్య, మాజీ ఎస్.ఎం.సి చైర్మన్ సిద్ధిరాములు, విద్యార్థులు, పాల్గొన్నారు.

బోర్లు వేయించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు, 10వ వార్డులలో బోర్లు వేయించినట్టు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సమాచారం అందించారు. ఇటీవల మున్సిపల్ పరిధిలో నెలకొన్న నీటి సమస్యను స్థానిక నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి తేవడంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రజల తాగునీటి నీటి సమస్యను తీర్చడానికి ప్రత్యేక నిధులు కేటాయించి 8వ వార్డులో ఒక బోరుబావి, 9వ వార్డులో ఒక బోరు బావి వేయించారని తెలిపారు. స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి, అరుణ, సతీష్, సుధాకర్ గుండన్న, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి సమయంలో పేకాట స్థావరంపై దాడి

● అయిదుగురు వ్యక్తులపై కేసు

నవతెలంగాణ-మద్నూర్

మంగళవారం రాత్రి 12:30 తెల్లవారుజామున సమయంలో నమ్మదగిన సమాచారంపై గ్రామంలోని పోచమ్మగల్లీలో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్సై విజయ్ కొండ పేకాట స్థావరంపై దాడి చేశారు. రూ.3300 స్వాధీన పరచుకొని పేకాట ఆడుచున్న అయిదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. పేకాట ఆడుతున్న స్థావరాల సమాచారం అందించాలని అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై ఆంజనేయులును కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అశబోయిన శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేశ్వర్ నాయకులు మంగళవారం శాలువాతో సన్మానించారు. ఎస్సై మాట్లాడుతూ.. మండ లంలోని ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలనీ కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు, జబ్బర్, మహ్మద్, ఉన్నారు.

ముందస్తు అరెస్టులకు నిరసనగా ధర్నా

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

బాన్సువాడ నియోజకవర్గంలోని కొత్తబాది ఆదర్శ పాఠశాలలు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనడానికి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి రాక సందర్భంగా పోలీసులు అతి ఉత్సాహం చూపారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమానికి అడ్డు తగులుతారని ముందు జాగ్రత్తగా పోలీసులకు ఆదేశాలు జారీ చేయడంతో పోలీసులు మంగళవారం ఉదయం శావలి ఖాన్, దారావత్ గోపాల్, ధరావత్ ఆనంద్, బాబా, నానిలను పోలీసులు ముందస్తుగా అరస్టు చేశారు. అరెస్టులకు నిరసనగా రాజీవ్ గాంధీ చౌక్ వద్ద మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు ధర్నా చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులపై మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి వర్గీయులు మండిపడ్డారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొత్తకొండ భాస్కర్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మంత్రి గణేష్ పెద్ద, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బాగేపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుధా సురేందర్‌గౌడ్, ఆగంటి సాయిబాబా గౌడ్, ఆర్. సాయగౌడ్‌లు మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామ సమస్యలను తెలియజేశారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.

ఉత్తమ ఇన్వెస్టిగేషన్ స్కిల్స్ అవార్డు



నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని వాజీద్‌నగర్ గ్రామంలో డిసెంబర్ 9 2022 న ఓ హత్య కేసులో పగడ్బందీగా ఇన్వెస్టిగేషన్ చేసి పూర్తి సాక్షాదారాలు సేకరించి దోషికి జీవిత ఖైదు పడేవిధంగా చేసిన సీఐ కృష్ణకు బెస్ట్ ఇన్వెస్టిగేషన్ స్కిల్స్ అవార్డును రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వాజీద్‌నగర్ గ్రామంలో డిసెంబర్ 9 2022 కుమ్మరి చిన్న బాలయ్య తన భార్యను గొడ్డలితో హత్య చేయగా వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న అప్పటి బిచ్కుంద సీఐ కృష్ణ సాక్షాదారులు తారుమారు కాకుండా పగడ్బందీగా సేకరించి అతి తక్కువ సమయంలో దోషికి జీవిత ఖైదు పడేవిధంగా చేయగా ఎక్సెలెంట్ ఇన్వెస్టిగేషన్ స్కిల్స్ అవార్డు పొందారు. సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలో పాటు జుక్కల్ నియోజకవర్గంలోని ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు సీఐ కృష్ణను అభినందించారు.